

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 28 నవంబర్ 2023 | www.navatelangana.com



ష్..!

- ఎన్నికల ప్రచారం నేటితో సమాప్తం
- గజ్వేల్‌లో కేసీఆర్ ముగింపు సభ
- జహీరాబాద్‌లో ప్రియాంక ప్రచారం
- సాయంత్రం 5 గంటలకు ప్రచారాల ముగింపు
- బయటి వ్యక్తులు వెళ్లిపోవాలని ఆదేశం
- 29న అంతా సైలెంట్ వ్యవహారాలే
- తాయిళాలు, డబ్బులు, మద్యం పంపిణీ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ప్రచార పర్వానికి నేటితో సమాప్తం కానుంది. ప్రచారాలు, సభలు, సమావేశాలను మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు ముగించాల్సి ఉంది. చివరిరోజు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. గజ్వేల్‌లో పోటీ చేస్తున్న కేసీఆర్ చివరి ఎన్నికల సభలో పాల్గొననున్నారు. కాంగ్రెస్ అధినేత ప్రియాంక గాంధీ సైతం జహీరాబాద్‌లో ప్రచారం చేయనున్నారు. ప్రచారాలు ముగిసిన వెంటనే నియోజకవర్గానికి చెందని రాజకీయ నాయకులంతా వెళ్లిపోవాలని ఎన్నికల అధికారులు ఆదేశించారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం వచ్చి పనిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులంతా కూడా నియోజకవర్గాల్ని ఖాళీ చేయనున్నారు. 29 ఒకే ఒక్క రోజు మిగిలి ఉన్నందున అంతా సైలెంట్‌గా గుట్టుగా వ్యవహారాలు నడిపే అవకాశముంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు తాయిళాలు, డబ్బులు, మద్యం పంపిణీ చేయనున్నారు. ఎన్నికల నగారా మోగింది మొదలు నేటి వరకు ప్రచారపర్వం జోరుగా సాగింది. సాయంత్రం 5 గంటలలోపు ప్రచారాలు ముగియనున్నాయి. ఇప్పటికే వినూత్న రీతిలో అభ్యర్థులు ఓటర్లను ఆకర్శించేందుకు ప్రచారాలు సాగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐఎం, బీఎస్పీ అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీల జాతీయ, రాష్ట్ర నాయకులు ఎన్నికల సభలు, సమావేశాల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ఏకంగా ప్రధాన మంత్రి, కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ, ప్రియాంక, ఖర్గే, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, హెూంమంత్రి అమిత్‌షా, సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు లాంటి నాయకులు ఆయా నియోజకవర్గాల్లో నిర్వహించిన సభల్లో పాల్గొని ప్రచారం చేశారు. బహిరంగ సభలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, సమ్మేళనాలు, విస్తృత సమావేశాలు నిర్వహించారు. నామినేషన్లు ముగిశాక ఇంటింటి ప్రచారం సాగించారు. కళాకారుల బృందాలు, ప్రచార రథాలు, డబ్బులు, వాయిదాలు, కోలాటాలు, భోనాలు ఇలా అనేక రూపాల్లో ప్రచారాన్ని సాగించారు. మీడియాలో యాడ్

2లో

కర్ణాటకలో 5 గంటలు కరెంటు ఇస్తే.. తెలంగాణలో 24 గంటల కరెంటు

- ఆత్మీయ సమ్మేళనాల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 2లో..



గుర్తు పట్టేదిలే.. ఫోన్ ఎత్తేదిలే

- ఇప్పుడే గిట్లుంటే ఎమ్మెల్యే అయితే ఎట్లా..?
- కాంగ్రెస్ శ్రేణుల్లో గుసుసుడు
- పొత్తున్నా సీపీఐని గుర్తించని వైనం
- గిదేం పద్ధతంటూ సీపీఐ నాయకుల అలక
- కాంగ్రెస్ లీడర్స్, క్యాడర్స్ నోట మేడం మాట

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/నర్సాపూర్



'ఏదైనా చెబుదామని ఫోన్ చేస్తే ఎత్తడు. ఎదురు పడి పలకరిస్తే గుర్తు పట్టడు. పట్టీనా ప్రాధాన్యతిచ్చి మాట్లాడడు. మాట్లాడినా చూద్దాం చేద్దామనే దాట వేత ధోరణి. కాంగ్రెస్ అభ్యర్థి అంటే మాస్ లీడర్ అవ్వాలి. అయినా కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ వ్యక్తికి టికెట్ కట్టబెట్టింది. ఏం చేస్తం ఆయన అదృష్టం.. మా దుర దృష్టం. గిప్పుడే గిట్లుంటే ఎమ్మెల్యే అయితే ఎట్లుంటడో' ఇదీ..! కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గురించి ఆ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకుల నుంచి వినిపిస్తున్న గునుగుడు.. గుసగుసలు.

నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టికెట్ ఆశించిన కీలక నాయకులు పార్టీని వీడడం, పార్టీలో ఉన్న నాయకులు అభ్యర్థి తీరు వల్ల అయిష్టంగా పనిచేస్తుండడంతో పట్టు సడలుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గ వాసియే అయినప్పటికీ చాలా కాలం పాటు హైదరాబాద్‌లోనే ఉండడం వల్ల కాంగ్రెస్ శ్రేణులకు అంతగా తెలిసిన వ్యక్తికారు. ఇక నియోజకవర్గ ప్రజల్లోనూ ఆయనకు అంతగా గుర్తింపులేదు. ఢిల్లీ వార్ రూంలో ఏఐసీసీ నాయకుడి సిఫార్సులతో టికెట్ కొట్టుకొచ్చిన ఆయన నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకుల్ని కలుపుకుపోవడంలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న విశ్వాసంతో పనిచేస్తున్న వాళ్లకు సైతం అభ్యర్థి తీరుతెన్నుల వల్ల అయిష్టత ఏర్పడుతుందని చెబుతున్నారు. జిల్లా, మండల, బ్లాక్ స్థాయి నాయకుల్ని కూడా పూర్తిగా నమ్మకపోవడంతో వాళ్లల్లో ఎక్కువ మంది మొక్కుబడిగా పనిచేస్తున్నారు. బాధ్యతలు ఇచ్చే విషయంలో డబ్బులు పంచే విషయంలోనూ కొసిరి కొసిరి

మిగతా 2లో..

దుబ్బాకలో బీజేపీని ఓడించండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

వివరాలు 2లో..



విధులు సజావుగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవ తెలంగాణ సిద్దిపట కలెక్టరేట్

పోలింగ్ విధులు సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్, అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, ఎలక్షన్స్ సూపరిండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.



వ్యూహాలకు పదును

- అభ్యర్థులకు ప్రసన్నంకాని ఓటర్లు
- నేరుగా ఓటర్లకు కనెక్ట్ అవుతున్న అభ్యర్థులు
- గ్రామాల్లోనే బస చేస్తూ..
- ఓటరు నాడి పట్టేందుకు ప్రయత్నాలు
- వచ్చిన వారికి చిరునవ్వే ఓటర్ల సమాధానం

నవతెలంగాణ-ఝరాసంగం

టెన్షన్.. టెన్షన్.. టెన్షన్ ఈ పదం వినబడినా.. అసెంబ్లీ బరిలో దిగిన అభ్యర్థులకు టెన్షన్ పుడుతోంది. ఎన్నికల్లో గెలుస్తామా? ఓడుతామా? అనే టెన్షన్ వెంటాడుతోంది. ఇన్ని రోజుల శ్రమకు ఫలితం దక్కుతుందా లేదా అని ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. తామే గెలుస్తామనే ధీమాను వ్యక్తం చేస్తున్నా.. లోపల మాత్రం తెలియని భయం వెంటాడుతోంది. గతంలో ఏ పోలింగ్ బూత్‌లో ఎన్ని ఓట్లుపడ్డాయి.. వాటిలో మన పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి అనే లెక్కలు వేసుకుంటూ.. అందుకు అనుగుణంగా ప్రచారాలు చేస్తున్నారు. కాగా ఇక ప్రచారానికి గడువు ఒక్కరోజే ఉండడంతో ఓటర్లకు మరింతగా అభ్యర్థులు కనెక్ట్ అవుతున్నారు. ఓటరు నాడీ పొట్టేందుకు నేతలంగా గ్రామాల బాట పడుతున్నారు. కొంచెం భయం.. కొంచెం ధీమా అన్న

మిగతా 2లో..



ఓటుకునోటు కేసులో జైలుకెళ్లిన నువ్వా మాట్లాడేది

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఓటుకు నోటు కేసులో జైలు పాలై, టీపీసీసీ అధ్యక్షుడు హోదాలో కోట్ల రూపాయలకు సీట్లను అమ్ముకున్న రేవంత్‌రెడ్డి అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్, పాశ మైలారం, క్యాసారం, లక్డారం, రుద్రారం గ్రామాల్లో ఎమ్మెల్యే సోమవారం రోడ్ షో.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షుడు పాండు, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమితో ముగిసిన ప్రతిష్ఠాపన మహోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

ఆధ్యాత్మిక వాతావరణం, భక్తి ప్రపత్తులతో భక్తుల కోలాహలం మధ్య ప్రారంభమైన శ్రీపాద కార్యసిద్ధేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవాలు ముగిసాయి. గత మంగళవారం ప్రారంభమైన ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వారం రోజులు కొనసాగి పౌర్ణమి పర్వదినంతో పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వారం రోజుల పాటు హోమాలు, హవనాలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా 108 తామర పూలతో లక్ష్మీనారాయణ హోమం, బిల్వ దళాలతో రుద్ర హోమం, మోదుకలతో గణపతి హోమం, సుదర్శన లక్ష్మీనృసింహ హోమం, ధన్వంతరి హోమం, నవగ్రహ, చండీ, దత్త హోమాలు నిర్వహించారు. ప్రతినిత్యం విశేష పూజలతో పాటు వేద పండితుల చతుర్విధ సేవలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ప్రముఖ వేద పండితులు నాచగిరి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం పూర్వ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ చంద్రశేఖర శర్మ సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది.

జహీరాబాద్‌ను దోచుకెళ్తున్న మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌ను మంత్రి హరీశ్‌రావు అన్ని విధాల దోచుకవెళ్తున్నాడని.. ఆయన్ను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బీఎస్పీ అభ్యర్థి జంగం గోపి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులను సిద్దిపేటకు మంత్రి తరలిస్తున్నాడని ఆరోపించారు. సమావేశంలో వైద్యశాల ఎండి విజయకుమార్, జీఎం మహమూద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో శనివారం రాత్రి భైరగోని ప్రమీల(80) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నేషనల్ లేబర్ కోపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి సోమవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గుడాటిపల్లి ఎంపీటీసీ బైరి రవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భైరగోని శ్రీను, జంగపల్లి రవి, బలేష్, తాడూరు సురేష్ పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం పని చేద్దాం

నవతెలంగాణ దుబ్బాక రూరల్

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరం పని చేద్దామని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బుడగజంగం సంఘం సభ్యులంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. సర్పంచ్ తీగల మంజుల బాలనర్సగౌడ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పండరి రాజా లక్ష్మణ్ రావు, ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దప్పు శివరాజ్ మాదిగ, బూత్ అధ్యక్షులు , మూర్తి కరుణాకర్‌లున్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో అన్ని అఘాత్యాలే

నవతెలంగాణ-బెజ్జంకి

యువత భవిష్యత్తు మారుతుందని సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సాగించిన సీఎం కేసీఆర్ పాలనలో అన్ని అఘాత్యాలేనని మానకొండూర్ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిషాని రామచంద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దొరల పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అణచివేతకు గురవుతూనే ఉన్నారన్నారు. ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్,మాతంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ష్..!

(మొదటి పేజీ తరువాయి)

రూపంలో సోషల్ మీడియాలో వివిధ పోస్టులు, సమాచారాలతో ప్రచారం చేశారు. చివరి రోజు కావడంతో సీఎం కేసీఆర్ తాను పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రసంగిస్తారంటున్నారు. అలాగే జహీరాబాద్‌లోనూ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్నారు.

సాయంత్రం 5 తర్వాత నో సౌండ్

మంగళవారం సాయంత్రం 5 గంటల తర్వాత నో సౌండ్ అంతా సైలెంట్ కానుంది. వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు తమ గెలుపు కోసం ప్రచారాలు చేశారు. చివరి రోజు కావడంతో ఎక్కడికక్కడ భారీ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించి గ్రామాలు, వార్డుల్లో ఓటర్లను కలవనున్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత ప్రచార రథాలన్నీ మూలన పడనున్నాయి. మైకులు మూగబోనున్నాయి. టీవీలు, పత్రికలే కాకుండా సోషల్ మీడియాలో కూడా అభ్యర్థులు అనుమతి లేకుండా ఏలాంటి ప్రకటనలు ఇవ్వకూడదు. పోలింగ్‌కు 48 గంటల ముందే ప్రచారాలు బంద్ కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారనుంది. రోజు పొద్దున లేవకముందే మైకుల గోల మొదలై రాత్రి పడుకునే వరకు కొనసాగేది. అదే విధంగా ఆయా నియోజకవర్గాల్లో బయటి నుంచి వచ్చి ఎన్నికల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులంతా కూడా స్వంత ప్రాంతాలకు వెళ్లిపోవాలి. ఇప్పటికే జిల్లాల ఎన్నికల అధికారులు ఈ విషయాన్ని ప్రకటించారు. బీఆర్ఎస్ తరపున దేవిశ్రీ ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మామిళ్ల రాజేందర్‌తో పాటు మెదక్ నియోజకవర్గంలో సిద్దిపేట నాయకులు ఎన్నికల ప్రచార బాధ్యతలు చూశారు. వీరంతా ఖాళీ చేసి పోనున్నారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ పార్టీలోనూ ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులు వెళ్లిపోనున్నారు.

అంతా సైలెంట్ వ్యవహారాలు

ప్రచారం ముగియడంతో ఇక అభ్యర్థులు, వారి తరపున నాయకులు, కార్యకర్తలు అంతా సైలెంట్ వ్యవహారాలు నడపనున్నారు. ఇంటింటికీ తిరిగి ఓట్లేయమని కోరుతునే వివిధ రూపాల్లో తాయిలాలివ్వనున్నారు. ముఖ్యంగా ఓటుకు ఇంత అని నగదు, మద్యం పంపిణీ చేసే అవకాశాలున్నాయి. ప్రతి నియోజకవర్గంలోనూ పోలింగ్ బూతుల వారిగా ఆయా పార్టీలు కమిటీలు వేశాయి. ఆ కమిటీల ద్వారా ఓటర్లకు డబ్బులు, మద్యం ఇతర వస్తువుల్ని అందజేయనున్నారు. ఇప్పటికే పాలక పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఇవ్వాల్సిన డబ్బు, మద్యం, ఇతర వస్తువుల్ని క్షేత్ర స్థాయికి చేరవేసుకున్నారు. వాటిని మంగళ వారం రాత్రి నుంచే ఓటర్లకు ఇచ్చేందుకు ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పోలీస్ నిఘా వ్యవస్థ కోట్లరూపాయల నగదు, బంగారం, వెండి ఇతర వస్తువుల్ని సీజ్ చేసింది. అయినా దొడ్డిదారిన మండలానికో ఐదారు కోట్ల వరకు నగదు చేరినట్లు చెబుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సాయంత్రం 5 గంటల తర్వాత ప్రచారాలు ముగించాలి. ఆ తర్వాత ఏలాంటి సభలు, సమావేశాలు, ప్రచారాలకు అనుమతి లేదు. మైక్‌లు, డీజేలు, ర్యాలీలు, ఊరేగింపులు, కోలాటాలు, డప్పుల దరువులు, ఆటాపాటాలు ఇలా ఏవీ కూడా చేయకూడదు. గుంపులు గుంపులుగా ఉండకూడదు. డబ్బు, మద్యం, ఇతర వస్తువుల్ని పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఓటర్లను ప్రలోభపెట్టే ఏ విషయానైనా సరే ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంటుంది.

- డాక్టర్ శరత్, సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి

దుబ్బాకలో బీజేపీని ఓడించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

నవ తెలంగాణ- దుబ్బాక

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో మతతత్వ పార్టీ బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు కోరారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ సర్కార్ దేశంలో ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన విద్యుత్, విద్య, వైద్యం, రైల్వే, బ్యాంకింగ్, ఏర్‌పోర్టులు, ఎయిర్ ఇండియా, ఖనిజ నిక్షేపాలు, ఘనులను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలైన అంబానీ, ఆదానీలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. గుజరాత్‌లో రేపిస్టులను జైలు నుంచి విడుదల చేసి సన్మానాలు చేసిన దుర్మార్గమైన పార్టీ బీజేపీ అని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సైతం హరిస్తోందన్నారు. జూటామాటలు మాట్లాడుతూ ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన సీబీఐ, ఈడీ, సుప్రీంకోర్టు, పార్లమెంటును తమ గుప్పిట్లోకి తెచ్చుకొని అధికార దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బలవంతంగా చట్టాలు మార్పులు చేయడం, కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేయడం, రైతులకు వ్యతిరేకంగా మూడు చట్టాలు రూపొందించడం, ప్రజలపై భారం మోపే విధంగా విద్యుత్ సవరణ చట్టం, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలను పెంచి ప్రజలపై అధిక భారం మోపుతోందన్నారు. దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మత ఆచార వ్యవహారాలు, తినే తిండి, వేసుకునే బట్టలపై ఆంక్షలు విధించి దాడులు చేస్తున్నారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు బీజేపీని ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.గోపాలస్వామి, జి.భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగిరెడ్డి నవీన,నాయకులు ఎండి.సాదిక్, కొంపెల్లి భాస్కర్, రాజు, మల్లేశం, ప్రశాంత్, మహేశ్, క్రాంతి కుమార్, సాజిద్, ఎల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

కర్ణాటకలో 5 గంటలు కరెంటు ఇస్తే.. తెలంగాణలో 24 గంటల కరెంటు

నవతెలంగాణ-జహీరాబాద్

'కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 5 గంటలు కరెంటు ఇస్తే, తెలంగాణలో 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మండలంలోని వివిధ కల్యాణ మండపాల్లో సోమవారం మైనార్టీ, వీరశైవ లింగాయత్, బలిజ, జంగమ, దళిత వర్గాల ఆత్మీయ సమ్మేళనాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో 100 రోజుల్లో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే మరోమారు పట్టం గట్టాలన్నారు. స్థానికుడైన మాణిక్‌రావును జహీరాబాద్‌లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల అబ్జర్వర్ దేవి ప్రసాద్, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

ఖిజర్ యాఫై చేరికతో మాణిక్‌రావు విజయం ఖాయం

సామాజిక ఉద్యమకారుడు ఖిజర్ యాఫై బీఆర్ఎస్‌లో చేరడం ఎంతో శుభ పరిణామం అని.. దీంతో స్థానికంగా మాణిక్‌రావు విజయం ఖాయమని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం స్థానిక యాఫై కార్యాలయానికి వచ్చి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఖిజర్ కులమతాలకు అతీతంగా.. ప్రజల కోసం నిత్యం సామాజిక కార్యక్రమాలు చేపడుతూ.. జహీరాబాద్ రాజకీయ చరిత్రలో పెను మార్పులకు నాంది పలుకుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. అలాంటి అతను బీఆర్ఎస్‌లో చేరడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఖిజర్ యాఫై సేవలను విస్తృతంగా వినియోగించుకుంటామని, పార్టీ ప్రభుత్వం పరంగా మంచి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

గుర్తు పట్టేదిలే.. ఫోన్ ఎత్తేదిలే

(మొదటి పేజీ తరువాయి)

సాగదీత ధోరణితో వ్యవహరిస్తుండడంతో పటాపటా పనులు కావట్లేదని ఆ పార్టీ నాయకులు పెదవి విరుస్తున్నారు. మెదక్ ఎంపీగా పోటీ చేసి పార్టీ కోసం ఐదేళ్లు పనిచేసిన గాలి అనిల్‌కుమార్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన పార్టీ వీడారు. పార్టీ కోసం ఎంతో కాలంగా పనిచేస్తున్న ఆంజనేయులు గౌడ్, రవీందర్‌రెడ్డి సైతం టికెట్ ఆశించారు. నిరాశ ఎదురైనా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. వాళ్లకు సైతం అభ్యర్థి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వట్లేదంటున్నారు. నర్సాపూర్‌లో జరిగిన రేవంత్‌రెడ్డి విజయభేరి సభ, శివంపేటలో జరిగిన ఖర్గే సభలకు జన సమీకరణ కోసం పార్టీ బూత్ కమిటీ నాయకుల నుంచి జిల్లా నాయకులంతా కష్టపడి పనిచేశారు. ప్రజల్లోనూ ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. ఆ పరిస్థితుల్లోనే జనం ఆశించిన మేరకు సభలకు వచ్చారనేది నిజం. కానీ..! ఆ జనం తనను చూసి వచ్చినట్లుగా అభ్యర్థి బావిస్తున్నాడని ఆ పార్టీ వాళ్లు పేర్కొంటున్నారు. తాను గెలుస్తున్నాననే అతి విశ్వాసంతో ఉన్నాడని నాయకుల అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర స్థాయిలో పొత్తు పెట్టుకున్న సీపీఐ నాయకుల పట్ల కూడా అభ్యర్థి వైఖరి వివాదాస్పదంగా మారింది. సీపీఐ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వట్లేదని పలువురు సీపీఐ నియోజకవర్గ నాయకులు రాజిరెడ్డి ఇంటికెళ్లి నిరసన వ్యక్తం చేశారు. తమ ఓట్లు అక్కర లేదా అని నిలదీశారు. సీపీఐ నాయకుల్ని హేళన చేస్తూ మీ ఓట్లతోనే గెలుస్తున్ననా అంటూ ఎదురు ప్రశ్న వేయడంతో సీపీఐతో సఖ్యత చెడినట్టు తెలుస్తోంది. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సునీతాలక్ష్మారెడ్డి పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఇప్పటికీ గౌరవముంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీతాలక్ష్మారెడ్డి గురించి కాంగ్రెస్ శ్రేణుల మధ్యనే కాదు ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి దగ్గర కూడా ఏదైన విషయం ప్రస్తావనకు వస్తే ఆమె గురించి చెప్పేటప్పుడు 'మేడం' అంటూ సంబోధిస్తున్నారు. అంటే ఆమె పట్ల ఉన్న గౌరవాన్ని అర్థం చేసుకోవచ్చు. అభ్యర్థి రాజిరెడ్డి వైఖరి ఇట్లనే కొనసాగితే కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు మేడం పట్ల ఉన్న గౌరవంతో ఆమెకు ఓట్లేయించే అవకాశం కూడా లేకపోలేదంటున్నారు. కేసీఆర్ సభ, కేటీఆర్ రోడ్ షో, ఇంటింటి ప్రచారాన్ని బట్టి నియోజకవర్గంలో బలాబలాల్లో మార్పులు వచ్చినట్లు చర్చ నడుస్తుంది. బీఆర్ఎస్‌కే గెలుపు అవకాశాలున్నాయనే అభిప్రాయం రాజకీయ సర్కిల్‌లో వ్యక్తమవుతోంది. పార్టీలో అంతా తానై ఒంటెద్దు పోకడతో పోతున్న అభ్యర్థి తీరు పట్ల ఆ పార్టీ శ్రేణులంతా ఆయోమయానికి గురవుతున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల సానుకూలత ఉన్నప్పటికీ అభ్యర్థులను బట్టే ఓటర్లు నిర్ణయం తీసుకునే అవకాశముంది. రాజిరెడ్డి మాస్ ప్రజల్లో పేరున్న వ్యక్తి కాకపోవడం కూడా నష్టం చేస్తుందని ఆ పార్టీ వాళ్లే చెబుతున్నారు. గ్రౌండ్ రియాల్టీ ఏమిటో తెలిసే తాము ఏదైనా చెప్పినా పట్టించుకోవడంలేదని, దీంతో ఏమన్న జరగనీ మాకెందుకనే ధోరణిలో ఉంటున్నామని పలువురు మీడియా వద్ద వాపోతున్న పరిస్థితి ఉంది. ఒకే కులానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కూడా చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకుల్ని అంతగా నమ్మట్లేదంటున్నారు.

వ్యూహాలకు పదును

(మొదటి పేజీ తరువాయి)

చందంగా రాజకీయ పార్టీల నేతల పరిస్థితి మారింది. పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా.. లోపల మాత్రం ఆందోళన నిద్ర పట్టనివ్వట్లేదు. ఎవరిని అడిగినా మీకు మా ఓటు అని ఉత్సాహంగా అభ్యర్థులకు చెబుతున్నారు. జహీరాబాద్ పై జెండా ఎగుర వేయాలని ప్రధాన పార్టీలు శర్వశక్తుల ముమ్మర ప్రయత్నాలు జరుపుతున్నాయి. గత ఎన్నికల్లో తక్కువ మెజార్టీ తీసుకున్న బీఆర్ఎస్, తాజా ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు మాత్రం మేమంటే మేము గెలుస్తామనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితుల ఆధారంగా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తోంది. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు వంటి సహాయాలు అందని ప్రజలు పెద్ద సంఖ్యలో తమ వైపే ఉన్నారని, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. 10ఏండ్లలో ప్రభుత్వం ఏం చేయలేదన్న వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని, ఇవే తమ గెలుపునకు బాటలు వేస్తాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఊహించిన దాని కంటే తమకు ఎక్కువ మెజార్టీ వచ్చే అవకాశం ఉందని అది ప్రజల్లో స్పష్టంగా కనబడుతోందని కాంగ్రెస్ నేతలూ అంచనా వేస్తున్నారు. అధికార పార్టీ నాయకులూ గత ఎన్నికల్లో మాదిరిగానే గెలుపు తమదేనని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు గ్రామాల్లోనే బస చేస్తూ ఓటర్లకు డైరెక్ట్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూ మీ ఓటు ఈసారి తమకే వేయాలని ప్రాధేయపడుతున్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

- ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తున్న బీఅర్ఎస్, బీజేపీలను ఓడించాలని జాగో తెలంగాణ రాష్ట్ర నాయకులు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ప్రొపెసర్ కె.లక్ష్మి నారాయణ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 25వ రోజు సోమవారం బస్సు యాత్ర మెదక్ జిల్లా శివ్వంపేట, తూప్రాన్‌లలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో లక్ష్మి నారయణ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తు విద్యా,వైద్యాన్ని వ్యాపారంగా మారుస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ నినాదాలు ప్రభుత్వ విధానాలుగా మారకపోవడంతో ప్రజల బతుకుల్లో మార్పులు రాలేదని అందోళన వ్యక్తం చేశారు. అసమర్ధత, అబద్దాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందన్నారు నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు రైతులు కానీ రైతులకు జేబులు నింపుతు ఒదన్నారు. చిన్నస్థాయి రైతులు, రైతు కూలీల బతుకులు అద్వానంగా మారాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియం తృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాలలో ఉన్న నల్ల ధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు రూ.16లక్షల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. మోడీ విధానాలను 9 ఏళ్లుగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించ ుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక్ రెడ్డి ,ప్రొపెసర్ పద్మజా షా, నైనాల గొవర్ధన్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, సామాజిక కార్యకర్త నిర్మల, డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి నాయకులు పులి కల్పన, నిర్మల, కళాకారులు, సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము పాల్గొన్నారు.

కిషన్ రావు దేశముఖ్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చేగుంట

కార్తీక మాసం పౌర్ణమి పర్వదినం సందర్భంగా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆలయ ధర్మకర్త, మెదక్ జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, సామూహిక అభిషేకాలు, చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఉండాలని, అలాగే దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చనలు, సామూహిక అభిషేకాలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ఆ భగవంతున్ని ప్రార్థించుకుంటున్నామన్నారు. సర్పంచ్ దోరగొల్ల రాములు, మాజీ ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు కనకయ్య, బిటి నరసింహులు, చౌదరి శ్రీనివాస్, ఆలయ అర్చకులు వైద్య రాఘవచారి పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో సునితారెడ్డి విజయం ఖాయం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నర్సాపూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునితా లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని మాజీ జడ్పీటీసి నారాగౌడ్ పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ నియోజక వర్గంలోని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. నర్సాపూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ది జరిగిందని తాండాలు, చిన్న గ్రామాలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి, ఆనంద్, నర్సింలు, నరహరి, మహేష్, బాలక్రిష్ణ, మైసయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో ఘనంగా కార్తీక దీపోత్సవము

- జ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభం
- చైర్మన్ బాలాగౌడ్-ఈఓ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గాదేవి అమ్మవారి పుణ్యక్షేత్రంలో పవిత్ర కార్తీకపౌర్ణమి సందర్భంగా అఖండదీపోత్సవం, దుర్గాదేవి అమ్మవారి పల్లకీసేవ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ఆలయ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, ఈఓ మోహన్ రెడ్డి, ధర్మకర్తలు అఖండదీపోత్స జ్యోతిప్రజ్వలన చేసి, కార్తీక ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ సాతెలి బాలాగౌడ్, ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వనదుర్గాదేవి అమ్మవారికి చైర్మన్ బాలాగౌడ్, ఈఓ మోహన్ రెడ్డి, ధర్మకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అఖండదీపోత్సవానికి జ్యోతిప్రజ్వలన చేశారు. ఆకాశ దీపాన్ని వెలిగించారు. మంజీరలో గంగాహారతి ప్రత్యేక పూజల మధ్య ఇవ్వగా భక్తులు స్వీకరించారు. వేలాదిభక్తులు కార్తీక సోమవారం రోజు ఏడుపాయలకు తరలిరావడంతో భక్తులతో జనసంద్రంగా మారింది. విశేషంగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయంలో, అలయపరిసరాల్లో దీపాలను వెలిగించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కార్తీక బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా ఆలయ అర్చకులు వివిధ రకాల పూలు, పండ్లతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ గర్భాలయంలో అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వర్ణంలో దుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళికి దర్శనమిచ్చారు. ఏడుపాయల ఆలయ ప్రాంగణం, పరిసరాలు భక్తులు వెలిగించిన దీపాలతో, విద్యుత్ కాంతులతో దగదగలాడింది.మ సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు దుర్గానామస్మరణలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రమిదలను వెలిగించారు. కొందరు భక్తులు అమ్మవారి సన్నిధిలోని మంజీరలో దీపాలను వదిలారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం, కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. హైదరాబాద్ , మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ గా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ పాలక మండలి చైర్మన్ ఎస్.బాలాగౌడ్, ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, చర్యలు తీసుకున్నారు.

పనిచేసే ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో ఆయా బూత్‌ల అధ్యక్షులు నాయకులు కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపడుతూ ప్రజలను ఓట్లేసి గెలిపించాలంటూ కోరుతున్నారు. మున్సిపల్ పరిధిలోని 5వ బూత్‌లో చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. పనిచేసే ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని కోరారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా ఉండి ఓట్లేసి గెలిపిస్తే మరిన్ని నిధులను తీసుకువచ్చి తూప్రాన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ది చేసుకోవచ్చని కోరారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌కు ఓట్లేసి కేసీఆర్‌ను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రదాన కార్యదర్శి ఏర్పుల లక్ష్మన్, సర్గల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇతర పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ఇతర పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని యావా పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ది పనుల ను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిపించాలని కోరారు. మరింత అభివృద్ది జరగాలంటే కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. సర్పంచ్ శేరి నర్సింహరెడ్డి, ఎంపీటీసి సంతోష్‌రెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డితో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే నియోజక వర్గం అభివృద్ధి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి మద్దతు తెలపాలని కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు డి. నరేష్‌ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కూచారం తాండాలో ఉద్యమ నాయకులు మాలోతు మంగ్యానయాక్, వంగాల రామేష్‌గౌడ్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలోనే చిన్న గ్రామాలు కూడా పంచాయితీగా మారాయన్నారు. తాండాలను కూడా గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. పనిచేసే పార్టీకి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసి నాయిని లక్ష్మి నర్సినర్సింలుగౌడ్, ఉదయ్ రంజన్‌గౌడ్ తదితరులు పాల్గన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - నార్సింగి



ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ పార్టీలు రాజకీయ వేడిని పెంచాయి. ముఖ్యంగా యువతను ఆకట్టుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి. మండలానికి చెందిన బీజేపీ పార్టీ బూత్ ఇంచార్జీ భారత్ రెడ్డి సహా బీజేపీకి చెందిన కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్ ప్రోత్సాహంతో జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కేసీఆర్ యువతకు పెద్ద పీట వేయడం, విద్య, ఐటీ జాబ్స్ లాంటి వాటికి ఆకర్షితులై బీఆర్ఎస్ లోకి చేరడం జరిగిందని వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు.

ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-కౌడిపల్లి

ఖర్గే జయభేరి సభకు కౌడిపల్లి మండలం నుంచి సుమారు 5 వేల మంది కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీగా శివంపేట మండలం గొట్టిముక్కులలో నిర్వహించే కాంగ్రెస్ సభకు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కౌడిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ సోమవారం మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల అరాచక, అణచివేత కు గురి చేస్తున్న ప్రభుత్వానికి పతనం స్టార్ట్ అయిందని తెలిపారు. ఓటర్లకు మద్యం, డబ్బులు, హామీలు ఇచ్చినా కానీ లొంగరని కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జెండా నర్సాపూర్ గడ్డపై ఎగరడం ఖాయమన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని పేదోడి గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చెదిరిపోని గుర్తుగా నిలిచిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పథకాలే గెలుపు దిశగా ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి, చంద్రం కృష్ణ గౌడ్, రమేష్, రఘు, తరంలాల్ తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకుడు



నవతెలంగాణ-కౌడిపల్లి

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తుంకి నల్ల పోచమ్మ దేవాలయ చైర్మన్ తాళ్లపల్లి గోపాల్ రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మండల పరిధిలోని తునికి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది శివంపేట మండలం గోమారంలో జరిగిన మల్లికార్జున ఖర్గే సమావేశంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మెంబర్ వంశీ చందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి శ్రీకాంత్ రెడ్డిని పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈయనతోపాటు బక్కరాజు, కొండ నాని, రిజ్వాన్, కొన్యాల నరసింహులు, ఆనంద్, అనిల్, 50 మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామా గౌడ్ తన ఇష్టానుసారంగా మాట్లాడడంతో పార్టీ మారుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలిపిచెడు మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవ తెలంగాణ కొమురవెల్లి

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి అయినాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ డబ్బుతో ఓటర్లను ప్రలోభ పెడుతున్న బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలన్నారు. సీపీఎం అభ్యర్థి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి మోకు కనకారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు సీపీఎంకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు తేలుఇస్తారీ, వుల్లంపల్లి సాయిలు, ఎల్లయ్య, నర్సింలు, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ ప్రచారం

నవ తెలంగాణ -దుబ్బాక



కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 10, 11 వార్డుల్లో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో, 6 గ్యారంటీలను వివరించారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వినయ్ కుమార్ యాదవ్, అన్వర్, స్వామి, అప్సర్, మగ్బూల్ ఉన్నారు.

ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించాలి

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సోమవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేశారని వివరించారు. హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాడని, మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మరింత గ్రామాల అభివృద్ధి చేస్తాడని ఓటర్లకు వివరించారు. మీర్జాపూర్ గ్రామ అభివృద్ధి పనుల కరపత్రంతో పాటు బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు అందించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

అభివృద్ధి చూసి ఓట్లు అడుగుతున్నాం

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నామని 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయని వార్డుల్లో తిరుగుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కు కేటాయించారన్నారు. ప్రజలు ఆలోచించి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నిమ్మ లీలావతి, ఫరీజా తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కే మా ఓటు : పద్మశాలి సంఘం సభ్యులు

నవతెలంగాణ-తొగుట



సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచాయని సర్పంచ్ దామ రంచ ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటి గడ్డ కిష్టాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు అన్ని విధాలుగా మేలు చేసేందుకు మీ వెంటే ఉంటానన్నారు. పద్మశాలి కులస్తులు సమావేశం ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్‌కు ఓటు వేస్తామని తీర్మాణం చేశారని తెలిపారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్



ఈ నెల 28న గజ్వేల్‌లో జరగబోయే సీఎం కేసీఆర్ ప్రచార సభను విజయవంతం చేయాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ చివరి సభ అయినందున భారీగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గం నుంచి లక్ష మందితో ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పాటు మూడోసారి అధికారం వచ్చిన తర్వాత చేపట్టి అభివృద్ధి పనులపై సుదీర్ఘ ప్రసంగం చేస్తారని తెలిపారు. ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం..సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

- ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి విజయం కోసం ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం చేర్యాల పట్టణంలోని పలు కాలనీలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం మల్లారెడ్డి రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు గత శాసనసభలో స్పష్టంగా కనిపించిందన్నారు. ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు చర్చించాల్సిన శాసన సభ ప్రజాప్రయోజనాలను కాపాడే వేదికగా ప్రజలకు భరోసానివ్వాల్సిన వేదిక కాని గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభలో ప్రజాసమస్యల చర్చ నామమాత్ర మని అధికార, ప్రతిపక్ష శాసన సభ్యుల పరస్పరం నిందారోపణలు, తిట్ల కు వేదిక



అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్లో సహా, శాసనసభ సమావేశాలే నామమాత్రమైనాయని, ప్రభుత్వ విధానాల గురించి బాధ్యతాయుత చర్చలు లేవన్నారు. కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల సమస్యలు, ప్రజా ప్రయోజనాల కోసం గొంతెత్తగలరని తెలిపారు. టిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ స్వార్థ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలే తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవన్నారు. ప్రజా సమస్యల చర్చావేదికగా శాసనసభ పని చేయడమంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లడమేనని,ప్రజాస్వామ్యం బతకాలంటే కమ్యూనిస్టులు కూడా అసెంబ్లీ లో బలంగా ఉండాలని అన్నారు. కమ్యూనిస్టులు లేని అసెంబ్లీలో ప్రతిపక్షానికి అధికార పక్షానికి పెద్దగా తేడా లేకుండా పోయిందన్నారు.అందుకే కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని శాసనసభలో కమ్యూనిస్టులుంటేనే ప్రతిపక్షం కూడా సమర్ధవంతమైన పాత్ర నిర్వహించగలుగుతుందని, ఈ కీలక సమయంలో సిపిఎం అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర శాసనసభకు పంపించావల్సిందిగా కోరారు.30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, తాటికొండ రవి, రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, దాసరి ప్రశాంత్, ఇప్పకాయల శోభ, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్ల బండి చందు, ప్రభాకర్, ప్రవీణ్, ఆముదాల రంజిత్ రెడ్డి, రాళ్ల బండి నాగభూషణం, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే గ్యారెంటీల బాధ్యత నాది

- గుడిసెలు లేని దుబ్బాకే ధ్యేయం
- మాట తప్పను
- దుబ్బాక ఆత్మ గౌరవాన్ని కాపాడతా
- రూ.100 బాండ్ పేపర్‌పై సంతకం చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి







నవ తెలంగాణ -దుబ్బాక

"కాంగ్రెస్‌ను గెలిపిస్తే, ఆరు గ్యారంటీల అమలు బాధ్యత నాది అని దుబ్బాక కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డులో గల సోమేశ్వర ఆలయంలో దేవుడిపై ప్రమాణం చేసిన అనంతరం రూ.100 బాండ్ పేపర్‌పై సంతకం చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతికి ఏమాత్రం తావు లేకుండా నిజాయితీగా బాధ్యతల్ని నిర్వహిస్తానన్నారు. దుబ్బాకను గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమన్నారు. మాట తప్పను..దుబ్బాక ఆత్మగౌరవాన్ని కాపాడతానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా, దుబ్బాక ఆత్మగౌరవం కాపాడడానికి రాజీలేని పోరాటం చేస్తానన్నారు. పారదర్శకంగా పనిచేస్తానని, దుబ్బాక ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మేట ఏసురెడ్డి, కొంగర రవి, ఉపాధ్యక్షుడు కద్దూరి నరేందర్ రెడ్డి, అనంతుల శ్రీనివాస్ ఆకుల భరత్,మంద శ్రీనివాస్,చెరుకు అమర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారంటీల అమలు బాధ్యత తనదని, ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం తనను గెలిపించాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రం లో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు మండల కేంద్రంలో భారీ స్పందన లభించింది. ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నార్సింగి పట్టణ కేంద్రంలోని మధ్య రంగం వద్ద ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ, కాంగ్రెస్‌దేనన్నారు. ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం విదేశాలలో ఉద్యోగాలను వదిలి దుబ్బాక ప్రజలకు సేవ చేయాలని తాను, తన భార్య సంకల్పించి వచ్చామన్నారు. బై బై కెసిఆర్, బై బై కెసిఆర్ నినాదాలతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో ఏబిసీసీ అబ్జర్వర్ వినోద్ చౌహన్, పిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆర్డినేటర్ బాల్ రాజ్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు రఫీఖ్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చేగుంట

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, కాంగ్రెస్ అంటేనే ప్రజలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చేగుంట మండలం ఇబ్రహీంపూర్, రుక్మాపూర్, భీమ్లాతండా, కన్యారం, రాంపూర్, సోమలతండా, ఉల్లి తిమ్మాయిపల్లి, అనంతసాగర్, వడియారం, చేగుంటలో ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ చేసిన తొలి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కూడా తామేనని, ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను కూడా కాంగ్రెస్ పార్టీయే తీర్చిందన్నారు. మాట ఇస్తే మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంక్షేమానికి రాష్ట్ర ప్రజలకు 6 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. దుబ్బాకలో తనను, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, రాంపూర్ సర్పంచి కాశ బోయిన భాస్కర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

మైనంపల్లి అసెంబ్లీలో గళమెత్తిన దాఖలాలు లేవు

మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

మైనంపల్లి హన్మంతరావు అసెంబ్లీలో గళమెత్తిన దాఖలాలు ఒక్కటి లేదని, ఆయన కొడుకు రోహిత్ మెదక్ నియోజకవర్గాన్ని ఇంకేం అభివృద్ధి చేస్తారని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని పిల్లికోటల్ గ్రామంలో, డబుల్ బెడ్ రూంల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పదేళ్ల క్రితం తెలంగాణలో ఉన్న పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలన్నారు. మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసుకోవడంతో పాటు, రామాయంపేట డివిజన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తాగు, సాగు నీటిని అందించడంతో పాటు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ, కల్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూం ఇల్లు, పింఛన్లు, దళిత బంధు, బీసీ బంధు వంటి ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయడం జరిగిందన్నారు. గతంలో మెదక్ ఎమ్మెల్యేగా పనిచేసిన మైనంపల్లి హన్మంతరావు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ



లేదన్నారు. సమస్యల పై ఒక్కసారి అసెంబ్లీలో ప్రస్తావించిన పరిస్థితులు లేవన్నారు. ఇక ఆయన కొడుకు రోహిత్ అసెంబ్లీకి వెళ్ళి మాట్లాడే పరిస్థితి ఉంటుందా అని ప్రశ్నించారు. నియోజకవర్గ సమస్యలు ఏం తెలుసని నియోజకవర్గ భవిష్యత్‌ను రోహిత్‌కు అప్పగించాలని ప్రశ్నించారు. ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, నాయకులు బాణీ, ఉమ్మర్, శివ రామకృష్ణ, కార్యకర్తలు చంద్రశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు

బీజేపీ ప్రచారాన్ని అడ్డుకుని బీఆర్ఎస్ ర్యాలీ నిర్వహించిన మహిళలు

నవతెలంగాణ-నార్సింగి

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. పట్టణ కేంద్రం లో బీజేపీ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళతో భారీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని 14 వ వార్డు (ఎస్సీ కాలనీ)కి బీజేపీ నాయకులు చేరుకోగా స్థానిక వార్డు ప్రజలు వారిని అడ్డుకున్నారు. రఘునందన్ రావు ఏమీ అభివృధి చేశారని ఓట్లు అడగడానికి వస్తున్నారని నిలదీశారు. ఉప ఎన్నికలలో రఘునందన్ రావు ఇచ్చిన హామీలను నమ్మి గెలిపించుకున్నామని, ఇప్పటి వరకు



ఎలాంటి అభివృధి పనులు చేయక పోగా, ఒక్క సారి కూడా తమ వాడలో పర్యటించలేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నందున తాము వారికి గుర్తుకు వచ్చామా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు వారిని సముదా యించడానికి ప్రయత్నించగా, వారు ససేమిరా అనడంతో వెనుదిరిగారు. అనంతరం ఎస్సీ వాడ మహిళలు పట్టు బట్టి బీఆర్ఎస్ ప్రచార రథాన్ని పిలిపించు కుని స్వచ్చందంగా భారీ సంఖ్యలో, బీఆర్ఎస్ పాటలకు నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ వాడ ప్రజల అభీష్టం మేరకు జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, వార్డు సభ్యులు జీవన్, ఫరీద్, జమీర్, గణేష్, పార్టీ నాయకులు శ్రీకాంత్ గౌడ్, రాజశేఖర్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామానికి చెందిన సుమారు వంద మంది అంబేద్కర్ సంఘం నాయకులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు డి. నరేష్‌ముదిరాజ్ ఆద్వర్యంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్ష్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీలు ఎన్ని దుష్పచారాలు చేసినా ప్రజలు నమ్మరని అభివృద్ధిని చూసి మద్దతు తెలుపుతారని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్



పార్టీకి ఓట్లేసి బారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్దంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, నాయకులు పురం రవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ యంజా విఠల్‌రెడ్డి, నాయకులు పొట్టొల్ల వెంకట్‌గౌడ్, ఉద్యమ నాయకులు వంగాల రమేష్‌గౌడ్, మంగ్యానాయక్, ఉదయ్ రంజన్‌గౌడ్, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

గజ్వేల్ గడ్డ కేసీఆర్ అడ్డా



నవతెలంగాణ-మర్కుక్ : గజ్వేల్ గడ్డ కేసీఆర్ అడ్డా అని, కేసీఆర్ గెలుపును ఎవ్వరూ ఆపలేరని బీఆర్ఎస్ యూత్ నాయకులు చెక్కల కర్ణాకర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మతతత్వ బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గజ్వేల్ అభివృద్ధి బిజెపి నాయకులకు కనబడుతలేదన్నారు. పేదల భూములను కబ్జాలు చేసిన ఈటల రాజేందర్‌కు డిపాజిట్ కుడా దక్కదన్నారు. సిఎం కెసిఆర్ గజ్వేల్ ప్రజలు లక్షకుపైగా మెజారిటీతో గెలుపించు కుంటారన్నారు.

అన్ని వర్గాలకు సీఎం పెద్దపీట

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అరుణ

నవ తెలంగాణ-గజ్వేల్



అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని గజ్వేల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో అన్ని సామాజిక వర్గాలకు సామాజిక భవనాలు సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు కేవలం విమర్శలకు దిగుతున్నాయి తప్ప అభివృద్ధి విషయంలో మాట్లాడడం లేదని వారు అన్నారు. కార్యక్రమంలో నిమ్మ లీలావతి, ఫరీజా తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ -దుబ్బాక



బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 18 వ వార్డులో కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు, చందు రెడ్డి, గోనె మధుసూదన్, భానుచందర్, పలువురు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా యాదవుల ప్రచారం

నవ తెలంగాణ -దుబ్బాక



బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో సోమవారం గొల్ల, కురుమ యాదవ సంఘం నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధినబోయిన పురుషోత్తం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధినబోయిన శ్రీనివాస్ యాదవ్, గొల్ల కాపరుల సంఘం మండలాధ్యక్షుడు గొల్ల రాజేశ్వర్ యాదవ్, కురుమ సంఘం మండలాధ్యక్షుడు చిర్ర తిరుపతి, పలువురున్నారు.

హరీశ్‌రావును గెలిపించాలి

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తన్నీరు హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ముదిరాజు సంఘం మండల అధ్యక్షుడు పిల్లి నారాయణ ముదిరాజు అన్నారు. సోమవారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మగ్దుంపూర్, రాజగోపాల్ పేట, ముండ్రాయి, కోనాయిపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. హరీష్ రావుకు లక్షన్నర మెజారిటీ లక్ష్యంగా ముదిరాజ్‌ల పూర్తి మద్దతుతో ప్రచారం జరుగుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలకు ఓట్లు వేయకుండా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొండిల్ల రాజు, భీమరి కనకరాజు,పిల్లి వెంకటేశం, సొప్పరి రమేష్, పోతిరెడ్డి పర్శరాములు, అప్పీసు నర్సింలు, వెంకటయ్య, మోటం శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

5వ వార్డులో శ్రీనితరావు ప్రచారం

నవ తెలంగాణ - సిద్దిపేట



హరీశ్ రావుకు 1.50 లక్షల మెజారిటీ కోసం సోమవారం 5వ వార్డ్‌లో హరీశ్‌రావు సతీమణి శ్రీనితరావు ప్రచారం నిర్వహించినట్లు 5వ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 5వ వార్డ్ ప్రజలు మొత్తం హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మానం చేసి, మంచి మెజారిటీ తో గెలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, కౌన్సిలర్‌లు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ-మిరు దొడ్డి



మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పయ్యావుల యాదగిరి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు నాయి నరేందర్ నాయి తిరుపతి నాయి రితిక్ నాయి నరసింహులు , కాజ కిష్టయ్య బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి



నవ తెలంగాణ - సిద్దిపేట : బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వహీద్ ఖాన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల మూలం గానే సిద్ది పేట పట్టణం అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నాడని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తాడని అన్నారు. ఈ ఎన్నికలో దెడ్ లాఖ్ ఓట్ల మెజారిటీతో మంత్రిని గెలిపించాలని ప్రజలను కోరారు. సిద్ది పేట పట్టణం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆపదలో అండగా ఉన్న మంత్రికి ఈ ఎన్నికల్లో మనం కూడా అండగా ఉండాలని ప్రజలను కోరారు.

దళిత బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

నవ తెలంగాణ మిరు దొడ్డి



దళిత బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్సీ పారు హుస్సేన్ , కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృథ్వి రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి ,మల్లుపల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి నీ అధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్దేశంతో గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగుపల్లి గ్రామం దళిత గ్రామం కాబట్టి తప్పనిసరిగా ప్రభాకర్ రెడ్డి గెలిచిన వెంటనే ప్రతి ఇంటింటికి దళిత బంధు అందిస్తామని అన్నారు. ప్రభాకర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్ నర్సింలు,బిఆర్ఎస్ నాయకులు కమలాకర్ రెడ్డి, చార్వాక కుమార్, లింగుపల్లి యువకులు భాను అమర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-తొగుట : నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని తల్లి విజయమ్మ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతం లో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి అన్నారు. ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల బరిలో నిలిచారని దుబ్బాక మరింత అభివృద్ధి సాధించాలంటే శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించాలని కోరారు. శ్రీనివాస్ రెడ్డి సోదరి,కాంగ్రెస్ నాయకులు రేపాక తిరుపతి, బెజనమైన అనిల్, రాములు,మిద్దె సంతోష్,గడ్డమీది బాలయ్య ఉన్నారు.

వడ్లు పడుతూ ప్రచారం

నవతెలంగాణ జగదేవపూర్



రైతుల వద్దకు వెళ్లి వడ్లు తూర్పారపడుతూ జగదేవపూర్ మండలం పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో మండల రైతు సంఘము ప్రధాన కార్యదర్శి ఆలేటి లోలాకర్‌రెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు కేసీఆర్ అని ఆయనను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉంటుందని అన్నారు. రైతుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని గుర్తుచేశారు. రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి కెసిఆర్ కాబట్టి రైతుల కోసం ప్రతినిత్యం ఆలోచిస్తారని అన్నారు. రైతులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఆలోచించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ అందించాలని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రవి,శ్రీకాంత్, ప్రశాంత్, భాను, చింటూ, భాస్కర్, ప్రశాంత్, బాబు,ఉపేందర్,భాస్కర్, రైతులు కొంతం సత్తయ్య కుటుంబం పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో సతీష్ బాబుదే విజయం

- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం వ్యవస్థాపకులు
- తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కూర్మాచలం అనిల్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతోందని, మరోసారి సీఎంగా కేసీఆర్ పగ్గాలు చేపట్టబోతున్నారని, మరోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీష్ కుమార్ గెలవబోతున్నారని బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్ ఆర్ ఐ విభాగం వ్యవస్థాపకులు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కూర్మాచలం అనిల్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యూకేఎన్ఆర్ఐ విభాగం ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. సిఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశారని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కరీంనగర్‌లో మూడు సార్లు ప్రజలు ఓడిస్తే.. ఇక్కడకు వచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, కరీంనగర్‌లో చెల్లని రూపాయి.. హుస్నాబాద్‌లో ఏవిధంగా చెల్లుతుందని ప్రశ్నించారు. హుస్నాబాద్ అభివృద్ధి ఇలాగె కొనసాగాలంటే.. మరోసారి సతీష్ కుమార్‌కు పట్టం కట్టాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు రాసారపు సతీష్ కుమార్, ఇసంపల్లి రమేష్, మధు యాదవ్, లక్ష్మా రెడ్డి, శానబోయిన రాజ్ కుమార్, ప్రవీణ్ పంతులు, గణేష్ దూస తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం



నవతెలంగాణ-కొండపాక : కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ కొండపాక ముదిరాజ్ సంఘం తీర్మానం అందజేశారు. సోమవారం కొండపాక పెద్దమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేసీఆర్‌కు ఓటు వేస్తామని ప్రకటించి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, అనంతల ప్రశాంత్, గ్రామ సర్పంచ్ చిట్టి మాధురిలకు అందజేశారు.

చేయి గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి
మండల పరిధిలోని గూడెం గ్రామంలో మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, నాయకులు గూడెల్లి లక్ష్మణ్, గూడెల్లి ఐలయ్య, మహంకాళి బాబు, బోనాల కొమురయ్య, కేశవరెడ్డి, సంపత్ రెడ్డి, కిష్టారెడ్డి, పైడి కనకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసమయికి మద్దతుగా నాయకుల ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి
మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు దీటి బాలనర్స్ ఆధ్వర్యంలో సోమవారం మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈవీఎం నమూనాతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చిలుముల దేవదాసి, చింతకింది పర్శరాములు, వడ్లూర్ పర్శరాం, బోనగిరి తిరుపతి, మహేష్, రవి, అరుణ్, లింగాల ఆర్జున్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న సెలవు



నవతెలంగాణ-సిద్దిపేట
ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు మరుసటి రోజు డిసెంబర్ 1న సెలవు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ను కలిసి కోరగా అంగీకరించినట్లు టిపిటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించగా ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సెలవు ప్రకటన ఉత్తర్వు జారీ చేస్తామని అన్నారని తెలిపా రు. ఈ నెల 28న వివిధ నియోజకవర్గ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్ జి.జానకి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ఉమా రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవం



నవతెలంగాణ-కొండపాక
సిద్దిపేట జిల్లా కొండపాక ఆనంద నిలయం ఆవరణలో దేశంలోని ఎక్కడ లేని విధంగా నిర్మించిన అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం గురువం దనము, ప్రాతఃకాలపూజలు, గర్భసంస్కారము, బీజన్యాసము, రత్నన్యా సము, ధాతున్యాసము జరిగాయి. ఉదయం గం 5.11 నిమిషములకు శ్రీ పుష్పగిరి పీఠాధీశులు జగద్గురువులు విద్యాశంకర భారతీస్వామి కరకమలముల చేయంత ప్రతిష్ఠ మూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, కళాన్యాసములు, షోడశ తత్వన్యాసములు, దృకలి, గోప్రథమ దర్శనం, పూర్ణాహుతి, కుంభాభిషేకము జరిగాయి. అష్టాదశ శక్తి పీఠ ప్రతిష్ఠలతో పాటు రామలింగేశ్వర స్వామి పార్వతీదేవి గణపతి సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం మూర్తులను వేదమంత్రోత్సవాల మధ్య ప్రతిష్ఠించారు అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేశారు ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధీశులు జగద్గురువులు విద్యాశంకర భారతీస్వామి భక్తుల నిర్దేశించి అనుగ్రహభాషణం చేశారు ప్రశాంత వాతావరణంలో నిర్మించిన అష్టాదశ శక్తిపీఠ సహిత రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందుతుందని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ కె.వి.రమణాచారి ఆనంద నిలయం ట్రస్ట్ చైర్మన్ లత రమణాచారి పర్యవేక్షించారు. దేవాలయాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి, భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

బీసీ ద్రోహి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్
తెలంగాణలో బీసీలకు 34 టికెట్లు ఇస్తామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రకటించి చివరకు బీసీలకు ద్రోహం చేసినట్లు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు.. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెలమలు, రెడ్డిలు రాజ్యమేలుతున్నారని, బీసీలను అణిచివేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఎన్నికల్లో బీసీలను ముఖ్యమంత్రి చేస్తానని బిజెపి మాత్రమే ప్రకటించిందని, మిగతా పార్టీలు ఓట్లు వేసుకునేందుకు ప్రయత్నం చేశాయని విమర్శించారు. ఒక శాతం లేని వెలమలు 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి అయ్యారని, ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందరూ రెడ్డిలని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో బీసీలు ఐక్యతతో ఉండి వెలమలకు రెడ్డిలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోతే మరింత నష్టపోతామని ఆయన అన్నారు. సమావేశంలో తెలంగాణ బీసీ సామాజిక కమిటీ సభ్యులు ఓం ప్రకాష్, నాగేశ్వర్, బింగి స్వామి, రాంప్రసాద్ రావు, గాడిపల్లి భాస్కర్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి అను ఎఫ్ పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ ఖాయం



నవతెలంగాణ-నంగునూరు
సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ ఖాయమని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. సోమవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నమూనా బ్యాలెట్‌ను చూపించి ఓటు వేసే విధానం గురించి వివరించారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎద్ద సోమి రెడ్డి, జడ్పిటిసి తడిసిన ఉమా, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాగుల సారయ్య, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, కూతురు రాజిరెడ్డి, కోమండ్ల రామచంద్రారెడ్డి, పద్మారెడ్డి, బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, గోవిదారం రవి పాల్గొన్నారు.

రైతుబంధు ఆపిన ప్రతిపక్షాలకు ఓటు వేయొద్దు

- ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



నవతెలంగాణ-గజ్వేల్
రైతుబంధు ఆపిన ప్రతిపక్షాలకు ఓటు వేయొద్దని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సమయం రావడంతో రైతులకు ఇబ్బంది జరగకూడదనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్కు రైతుబం ధుకు అనుమతి ఇవ్వాలని చెప్పి ముఖ్యమంత్రి కేసిఆర్ కోరడంతో ఎన్నికల కమిషన్ అనుమతించిం దన్నారు. రైతుబంధు పడితే రైతులంతా కూడా కేసీఆర్ ఓటేస్తారని భ్రమతో జీర్ణించుకోలేని కాంగ్రెస్ బిజెపి రైతుబంధు ఆపేలా కుట్రలు చేశార న్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా రైతు ల బాగు కోసం ఆలోచించాలి తప్ప రాజకీయాలు చేయకూడదు రైతుల విషయంలో అదే జరిగిందన్నారు. గతంలో దళిత బంధు బీసీ బంధు మైనారిటీ బంధ్ పై కూడా ఫిర్యాదు చేయడంతో బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందకుండా చేసిన ఘనత ప్రతిపక్షాలదన్నారు. రైతుబంధు దళిత బంధు బీసీ బంధు మైనార్టీ బంధును ఆపగలుగుతారేమోగానీ మూడవ తారీకు తర్వాత ఈ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకోవడం ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, ఎంపీటీసీ ఆంజనేయులు, కౌన్సిలర్స్ బొగ్గుల చందు, తిమ్మాసారం శ్రీను, పంబాల శివ, సర్పంచులు అమ్ముల రమేష్, తాడెం దశరథం మహేందర్, రాజయ్య, కృష్ణ పాల్గొన్నారు.

అదుపుతప్పి వాహనం బోల్తా



నవతెలంగాణ-రాయపోల్
ఇండియన్ గ్యాస్ వాహనం అతివేగంతో ప్రయాణిస్తూ అదుపుతప్పి బొలెరో వాహనం బోల్తా పడిన సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండల కేంద్రం మణికంఠ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన బొలెరో వాహనం రాయపోల్ మండలంలోని పలు గ్రామాలలో గ్యాస్ సిలిండర్ల కస్టమర్లకు అందజేయడానికి వెళ్లి వచ్చే క్రమంలో రాంసాగర్ నుంచి కొత్తపల్లి వస్తుండగా డ్రైవర్ మహేందర్ మద్యం సేవించి అతివేగంగా వాహనాన్ని నడుపుతూ వస్తుండగా కొత్తపల్లి గ్రామ సమీపంలో అదుపుతప్పి రోడ్డు కింద వరి పొలాల్లో బోల్తా పడింది. ఈ దాన్ని గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ మహేందర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

తెలంగాణలో లక్ష ఉద్యోగాలు వచ్చాయా?



నవతెలంగాణ-సిద్దిపేట
తెలంగాణలో 10 ఏండ్ల నుంచి ఒక్కటే కుటుంబం బాగుపడిందని, అవినీతి ఊబిలో కూరుకుపోయిందని, అమరుల త్యాగాలతో వచ్చిన తెలంగాణలో లక్ష ఉద్యోగాలు వచ్చాయా అని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు. సోమవారం పట్టణంలో బిజెపి అభ్యర్థి దూది శ్రీకాంత్ రెడ్డి తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం పూర్తిగా అవినీతి అయ్యిందని, ఏ పథకం అమలు చేసిన పూర్తిగా అవినీతి మయమని, బిసి వ్యక్తిని సిఎం చేయబోతున్నామని అన్నారు. యూరియా పూర్తిగా చౌకగా అందిస్తున్నామని, మిగతా రాష్ట్రంలో ఇంతకంటే చౌకగా పెట్రోల్ లభిస్తుందని, ఇక్కడా డిగ్రీ విద్యార్థులకు లాప్ టాప్, అమ్మాయి పుడితే 2 లక్షలను జమ చేస్తామని అన్నారు. సమ్మక్క సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ తీసుకువస్తున్నామని తెలిపారు. 17 సెప్టెంబర్ విమోచనదినం అధికారికంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, సొప్పదండి విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి



నవతెలంగాణ-మద్దూరు
మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివ అభిషేకం, సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామిలకు పాలాభిషేకం, తేనెభిషేకం, పుష్ప అభిషేకం చేశారు. 108 దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు




నవతెలంగాణ-బెజ్జంకి
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల్లో లబ్ధి పొంది ఎమ్మెల్యే రసమయి సహకారంతో పందికొక్కుల్లా తిని ఎమ్మెల్యేపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద ఎమ్మెల్యే రసమయిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఆదివారం కవ్వంపల్లి ఎన్నికల ప్రచార సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన స్థానిక నాయకులు ద్రోహులని, వారితో కవ్వంపల్లి సత్యనారాయణ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఓటును ఒడిసి పట్టేందుకు..

సర్వశక్తులు ఒడ్డుతున్న అభ్యర్థులు

- పటాన్‌చెరులో వ్యూహ ప్రతి వ్యూహాలతో ప్రచారం
- మహిళా ఓటర్ల ప్రసన్నం కోసం తీవ్ర ప్రయత్నాలు



నవతెలంగాణ-జిన్నారం

ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద పారిశ్రామిక వాడైన పటాన్‌చెరు నియోజకవర్గంలో ఒక్కో ఓటును ఒడిసి పట్టేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ ప్రచారాన్ని హీటెక్కిస్తున్నారు. దాదాపు నాలుగు లక్షల వరకు ఉన్న ఓటర్ల నాడిని ఎప్పటికప్పుడు పసిగడుతూ ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. నాయకులు రోడ్‌షోలు, ప్రచార కార్యక్రమాలతో నిత్యం ప్రజా క్షేత్రం లోనే ఉంటున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన ఇక్కడ ఎర్రజెండా అభ్యర్థి కూడా బరిలో నిలవడంతో పోటీ మరింత రసవత్తరం అయింది.కార్మిక, కర్షకులు సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌కు ప్రచారాల్లో బ్రహ్మరథం పడుతున్నారు.

ఈ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా కాటా శ్రీనివాస్ గౌడ్, సీపీఐ(ఎం) నుంచి మల్లికార్జున్, బీజేపీ నుంచి నందీశ్వర్ గౌడ్, బీఎస్పీ నుంచి అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్‌లు బరిలోకి దిగారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ క్రియేట్ చేయాలని గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ దఫా ఎన్నికల క్షేత్రం నుంచి అసెంబ్లీ మెట్లు ఎక్కాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్, గతంలో ఎమ్మెల్యేగా సేవలందించిన నందీశ్వర్‌గౌడ్ మరోమారు అధికారం కోసం, కార్మిక, కర్షక సమస్యలను అసెంబ్లీలో వినిపించడానికి సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్, సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదగాలని బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రధానం గా గ్రామీణ, కార్మిక ,పట్టణ, అన్ని రాష్ట్రాల ఓటర్లతో సమ్మిళితమైన పటాన్చెరు నియోజకవర్గ ప్రజల మనసు గెలుచు కునేందుకు ప్రచార కార్యక్రమాలు, రోడ్‌షోలు, పాదయాత్రలు చేస్తూనే.. మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తున్నారు.

ఉమ్మడి జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపాల్టీలో 31 వేల పైచిలుకు ఓట్లు, గుమ్మడిదలలో దాదాపు 30 వేలకు దగ్గరగా, జిన్నారంలో 21 వేల పైచిలుకు ఓట్లు ఉన్నాయి. దాంతో ఉమ్మడి జిన్నారం మండలం నుంచి ఎవరికి వారుగా పార్టీ శ్రేణులు తమ తమ అభ్యర్థులకు మెజారిటీ అందించాలనే దృక్పథంతో పోటాపోటీగా ప్రచారంలో దూసుకెళుతున్నారు.

మహిళా ఓటర్ల ప్రసన్నం కోసం వ్యూహాలు..

పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో నాలుగు లక్షల ఓట్లలో 1,92,116 మహిళా ఓటర్లు ఉన్నాయి. దాంతో అన్ని పార్టీ శ్రేణులు మహిళల ఓట్లను రాబట్టుకునేందుకు ప్రచారంలో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని మిగతా నియోజకవర్గాల కంటే.. పటాన్చెరులోనే మహిళా ఓటర్ల సంఖ్య పెద్ద మొత్తంలో ఉండడంతో.. ఒకరకంగా గెలుపును శాసించే వర్గంగా మారడంతో ఆయా పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి.

కార్మిక, కర్షక వర్గం చూపు.. సీపీఐ(ఎం) వైపు..

నిత్యం ప్రజా, కార్మిక సమస్యలపై పోరాడే సీ పీ ఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఇటీవలే చేపట్టిన బైక్ ర్యాలీలో దండులా కదిలి వచ్చిన ఎర్ర సైన్యమే అందుకు నిదర్శనం. వేలాదిగా ఉన్న పరిశ్రమల్లో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా వెంటనే స్పందించి.. వారికి మల్లికార్జున్ అండగా నిలస్తున్నారు. అసంఘటిత, సంఘటిత కార్మికుల సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నారు. అంతేకాకుండా స్థానికంగా నెలకొన్న ఎన్నో సమస్యలపై సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేపట్టింది. దాంతో ఇక్కడి ప్రజల్లో మెజార్టీ మంది ఎర్రజెండా వైపు ఉన్నారని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.



చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-సదాశివపేట

పట్టణ పరిధిలోని 14వ వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసిన చింతా ప్రభాకర్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లిగడ్డల శాంత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి.. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల కరపత్రాలను ఓటర్లకు అందించారు. అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే వ్యక్తి చింత ప్రభాకర్ అని.. ఎమ్మెల్యేగా లేకున్నా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. కాబట్టి ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బెజంసాగర్, రమేష్, చందు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించుకోవడానికి ఫారం నెం.12 సమర్పించిన కూడా.. నేటి వరకు బ్యాలెట్ పత్రాలు రాకపోవడంతో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌వోను కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. మెదక్, సిద్దిపట, హైదరాబాద్ నియోజకవర్గాల ఆర్వోలతో సంప్రదించి తమ పోస్టల్ బ్యాలెట్‌ను తెప్పించి ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. నోడల్ ఆఫీసర్, ఆర్వో సంగారెడ్డిలకి వివరాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు నాయకులు ఏడుకొండలు, ఎం. సుచరిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్.. నారాయణఖేడ్‌లో ఎంబీఆర్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్రంలో కేసీఆర్.. నారాయణఖేడ్‌లో ఎంబీఆర్(మహారెడ్డి భూపాల్‌రెడ్డి) గెలవడం ఖాయమని ఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి అన్నారు. మనూరు, పత్తునాయక్, తౌర్యనాయక్ తండాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటికి నేటికీ నారాయణఖేడ్ దశా..దిశా మారిందన్నారు. 60తాండాలను గ్రామపంచాయతీలుగా చేసి పాలనను ప్రజల వద్దకే తీసుకొచ్చామని గుర్తు చేశారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు రాథోడ్, ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ పండరి యాదవ్, పార్టీ మండలాధ్యక్షులు మెత్రే పండరి, సీనియర్ అడ్వకేట్ బస్వరాజ్ పాటిల్ పాల్గొన్నారు.



మంగంపేటలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో సోమ వారం సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ నేతృత్వంలో స్థానిక బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నమూనా ఈవీఎం ట్యాబ్లతో ప్రచారాన్ని నిర్వహిస్తూ.. కారు గుర్తుకు ఓటేసి మహిపాల్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయాన్నిఅందించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతి నరేందర్, ఉపసర్పంచ్ నాగరాజు,మాజీసర్పంచ్ మల్లేష్ పాల్గొన్నారు.

కాటా ప్రచారంలో సీడబ్ల్యూసీ వర్కింగ్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-గుమ్మడిదల

పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ గుమ్మడిదల మండల పరిధిలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో కేరళ ఎమ్మెల్యే, సీడబ్ల్యూసీ వర్కింగ్ కమిటీ సభ్యులు రమేష్ చెన్నితాల పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ డబ్బు బలంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసున్నదన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని ఆ పార్టీ నాయకులు.. కాంగ్రెస్‌లో తమ 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌కు తన గెలుపై నమ్మకం లేకపోవడంతోనే రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పూర్తిగా కాంగ్రెస్ ఋతుపవనాలు వీస్తున్నాయని.. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ పీ.శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





మల్లికార్జున స్వామి ఆలయంలో చంద్రారెడ్డి పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బొల్లారం మున్సిపాల్టీ పరిది లోని శివాలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయ బావుటా ఎగురవేయాలని కోరుకున్నట్టు తెలిపారు. మున్సిపల్ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, యువత నాయకులు మోహన్ రెడ్డి, రవి, ప్రవీణ్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బిష్ణు, భక్తులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు

నవతెలంగాణ-ఝరాసంగం



ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఒకవేళా ఉల్లంఘిస్తే కేసులు తప్పవని స్థానిక ఎస్సై రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. పోలింగ్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులను మూసివేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. 18 ఏండ్లు నిండి, ఓటు కలిగి ఉన్నా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల లోకి స్మార్ట్ ఫోన్, సెల్ఫీలు అనుమతులు లేవనా న్నరు. పోలింగ్ కేంద్రాల్లోకి ఆయుధాలు, బాణా సంచాలు, స్మార్ట్ వాచ్‌లకు కూడా అనుమతి లేదని చెప్పారు.డబ్బు మద్యం ఇతర ప్రలోభాలకు చేయొద్దని, ముగ్గురు కంటే ఇద్దరు లేదా ముగ్గురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండొద్దన్నారు. మంగళవారం సాయంత్రం 5:00 నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన శిక్షలు ఉంటాయన్నారు.



ఖేడ్‌లో భూపాల్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి.. మరోమారు మహారెడ్డి భూపాల్‌రెడ్డినే ఎమ్మెల్యే గెలిపించాలని శ్రియారెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని హనుమంతరావు పేట్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాటికి నేటికీ నారాయణఖేడ్ ఎంతవరకు అభివృద్ధి చెందిందో ఒక్కసారి అందరూ గమనించాలన్నారు. తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో అందరూ కారు గుర్తుకే ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ, గ్రామ దత్తు, గ్రామ పార్టీ నాయకులు, మహిళా మణులు, యువత తదితరులు పాల్గొన్నారు.



సీఎం సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పుల్కల్

జోగిపేటలో సోమవారం నిర్వహించిన సీఎం ఆశీర్వాద సభకు పుల్కల్ ఉమ్మడి మండలం నుంచి సుమారు 5000 మంది బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. పుల్కల్ బీఆర్‌ఎస్ నాయకులు సుమారు 150 వాహనాల్లో సభకు బయల్దేరే ముందు.. పుల్కల్ అంబేద్కర్ చౌక్ వద్ద భారీ ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ డప్పు వాయిదాలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు. వెళ్లిన వారిలో పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, పీఏసీఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, గ్రామాధ్యక్షులు లోకేష్, పార్టీ సీనియర్ నాయకులు మటం సిద్దయ్య, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటర్లంతా హస్తం గుర్తును మరవొద్దు



నవతెలంగాణ-కొండాపూర్

ఓటర్లంతా హస్తం గుర్తును మరవొద్దని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు దాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని మండపడ్డారు. గ్రామాల్లో పేదవారి కి ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా, పింఛన్లు రాకపోవడంతో వారంతా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలని కోరారు. సంగారెడ్డిలో గాలి మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డి వైపు వీస్తున్నదన్నారు. ప్రజలంతా ఆలోచించి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటేసి జగ్గారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

క్రాంతి కిరణ్ పక్కా లోకల్

- ప్రశంసల వర్షం కురిపించిన సీఎం కేసీఆర్
- అందోల్‌కు వరాల జల్లు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పక్కా లోకల్ అంటూ సీఎం కేసీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. జోగిపేటలో సోమవారం ఏర్పాటు చేసి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. అయితే ముందుగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 5 ఏండ్లు తనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రతి గ్రామానికి రూ.50 లక్షలు చొప్పున నిధులు ఇచ్చి అభివృద్ధి చేశానన్నారు. అలాగే ఇచ్చిన హామీ ప్రకారం జోగిపేట రెవెన్యూ డివిజన్ ఇచ్చి నందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మునిపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పలు విజ్ఞప్తులను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అందులో నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గ్, టేక్మాల్, రేగోడ్, మండలాలను సంగారెడ్డి జిల్లాలో కలపాలని విజ్ఞప్తి చేశారు. జోగిపేట పక్క నుంచి బైపాస్ రోడ్డు వెళ్లినందున వ్యాపారాల్లో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికోసం జోగిపేటకు పరిశ్రమలు, ఐటీ హబ్ వచ్చేలా సహకరించాలని కోరారు. జోగిపేటలో మహిళా రెసిడెన్సిల్ డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని కోరారు. సింగూరును అభివృద్ధి కేంద్రంగా చేయాలని, పీజీ కాలేజీకి నిధులు ఇవ్వాలని కోరారు. అందోల్ నియోజకవర్గంలో దళిత జాతి అందరికీ ఒకే విడుదల దళిత బంధు పథకం వర్తింప చేస్తానని కేసీఆర్ ఇచ్చిన హామీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. క్రాంతి కిరణ్ సభ ముందు పెట్టిన సమస్యలన్నింటిని ప్రభుత్వం ఏర్పడగానే పరిష్కరించుకుందామని కేసీఆర్ అనడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రి హరీష్ రావు, ఎంపీ బీబీ పాటిల్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, రాష్ట్ర టీపీసీ చైర్మెన్ బిక్షపతి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, ఉదయ్ భాస్కర్, జోగిపేట మార్కెట్ చైర్మెన్ సంజీవయ్య, మాజీ జెడ్పీ చైర్మెన్ బాలయ్య, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మెన్‌లు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మిరుదొడ్డి

బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృధ్వి కృష్ణారెడ్డిలు అన్నారు. కేసీఆర్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మండలంలోని అల్వాల, కొండాపూర్, అందే, లింగుపల్లి మల్లుపల్లి చెప్యాల గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు వచ్చిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృథ్వీ కృష్ణారెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో మోసపోయి నేటికీ గోసపడుతున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప బీజేపీ నాయకులు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను తామే చేస్తున్నట్లు బీజేపీ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఓటుతో ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ కిష్టయ్య, పెద్ది కవిత రాజు, జోగ్యారి బాలనర్సింలు సిద్ది భారతి భూపతి గౌడ్, రాజమహేందర్ రెడ్డి, బాపురెడ్డి, ప్రసాద్ , మల్లారెడ్డి రవీందర్ రెడ్డి, కందిబాబు, కర్రె రాజయ్య పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు 'పొన్నం' చేసిందేమీ లేదు

- మా మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌కే
- నియోజకవర్గ స్థాయి గౌడ సంఘ సమావేశం

నవతెలంగాణ హుస్నాబాద్‌రూరల్



కరీంనగర్ మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు గౌడ కులస్తులకు చేసిందేమీ లేదని నియోజ కవర్గ స్థాయి గౌడ కులస్తులు మండిపడ్డారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో పూదరి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం గౌడ సంఘం నాయకులు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి జెడ్పిటిసి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీగా ఉన్న ప్రభాకర్ హుస్నాబాద్ గౌడ కుల స్తులను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే సతీష్ కుమార్ గౌడ కులస్తులకు ఎల్లప్పుడూ అండగా నిలిచారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌడ కులస్తులంతా బి ఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కె మా మద్దతు ఉంటుందని, ప్రతి గౌడన్న ఎమ్మె ల్యే సతీష్ కుమార్ కారు గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకు రాలు పూదరి రాజేశ్వరి గౌడ్, సర్పంచులు తోడేటి రమేష్, బొమ్మగాని రాజేష్, నియోజకవర్గస్థాయి గౌడ సంఘ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చెరువులో పడి ఇద్దరు మృతి



నవతెలంగాణ-కోహీర్

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దుర్ఘటన కోహిర్ మండంలో సోమవారం జరిగింది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన చీమల మోహన్(33), అతడి పెద్దనాయన కుమారుడు అంజయ్య(33)లు సోమ వారం పనుల నిమిత్తం చెరువు పక్కనుంచి వెళుతున్నారు. ఈ క్రమంలో ప్రవ మాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందారు. దాంతో గ్రామంలో విషా దఛాయలు నెలకొన్నాయి. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని హద్నూర్, రేజింతల్, వడ్డీ, న్యామతాబాద్, చీకుర్తి, శంశోల్లపూర్, మల్గి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో, పథ కాల గురించి ఓటర్లకు వివచించారు. కారు గుర్తుకు ఓటేసి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్, షబ్బీర్ ఖాన్, మారుతి యాదవ్, ఈశ్వర్, నర్సప్ప, వడ్డి చంద్రకాంత్, దేవదాస్, అప్పా రావుపాటిల్, కార్యకర్తలు తదితరులున్నారు.

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-సంగారెడ్డి

శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్ని కల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగ బోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికా రులతో నిర్వహి ంచిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వ హణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవి ఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ నిర్వహణకు అన్ని విధాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామన్నారు.వీడియో కాన్ఫరె న్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ,రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించొద్దు : కలెక్టర్

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అను మతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్‌కు ఒక రోజు ముందు (అనగా ఈనెల 29, 30తేదీల్లో) ప్రింట్ మీడి యాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించొద్దని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థు లు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ దా ్వరా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 28 సాయంత్రం 5:00 గంటల నుండి 30 నవంబర్,5:00 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎ ంఎస్‌లు (సంక్షిప్త సందేశాలు) ప్రసారం చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.



సంగారెడ్డి వరకు మెట్రో రైలు..

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన 'చింతా'

నవతెలంగాణ-సంగారెడ్డి

మెట్రో రైలును సంగారెడ్డి వరకు విస్తరిస్తామని సంగారెడ్డిలో జరిగిన ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రకటించారు. దాంతో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మెట్రో రైలు సంగారెడ్డికి రావడం వల్ల ఇక్కడి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండడంతో పాటు సంగారెడ్డి రూపు రేఖలు కూడా మారే అవకాశం ఉందని చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోనే ఐటీ హబ్ ఏర్పాటు చేస్తావని, త్వరలో హైదరాబాద్‌కు రాబోయే పరిశ్రమలను సంగారెడ్డికే తరలిస్తామని ప్రకటించిన సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ సభకు తండోపతండాలుగా వచ్చిన ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం



నవతెలంగాణ-రాయపోల్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని జిల్లా ఎన్నికల పరిశీలకులు సోనమ్ టెన్సింగ్ బూటియా అన్నారు. సోమవారం బేగంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల గురించి అడిగి తెలుసు కున్నారు. అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పట్టిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బైండోవర్ కేసుల గురించి, నాన్ బెయిల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్,ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నచ్చిన వ్యక్తికి, పార్టీకి ఓటు వేసే హక్కు ఉందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. చెక్ పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైన ప్రజలు తనకు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఎవరైనా ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని తెలియజేయాలనుకునేవారు సెల్ నెంబర్ 8712667309 కు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950కు కాల్ చేయాలని సూచించారు. సి విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అందులో కూడా ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ కమలాకర్, బేగంపేట ఎస్ఐ అరుణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీజేపీకి గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-న్యాల్‌కల్

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మాదిగల ఏబీసీడి వర్గీకరణ చేస్తామని 2014 ఎన్నికల్లో బీజేపీ ప్రకటించి.. అధికారంలోకి రాగానే మోసం చేసిందని.. ఇప్పుడు మళ్లీ వర్గీకరణ పేరుతో మాదిగలను ఓటు బ్యాంక్‌గా చేసుకుంటున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పక తప్పదని జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహిపాల్ మాదిక హెచ్చరించారు. చట్టసభలో బిల్లు పాస్ చేయకుండా, మాదిగలను బీజేపీ మోసం చేసిందన్నారు. కాగా బీఆర్ఎస్‌కే ఎమ్మార్పీఎస్ మద్దతు తెలుపుతామని కల్‌బేమాల్ గ్రామ సర్పంచ్ మహిపాల్ ఓ పత్రికా ప్రకటన ద్వారా చెప్పారు.

'నీలం మదన్న పది భరోసా'లతో అభివృద్ధి



నవతెలంగాణ-పటాన్‌చెరు, ఐడీఏబొల్లారం

'నీలం మదన్న 10 భరోసా'లతో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్‌చెరు మండలంలోని బచ్చు గూడ, పోచారం, ఇంద్రేశం, రామేశ్వరం బండ గ్రామాల్లో, అలాగే బొల్లారంలో రోడ్ షో నిర్వహించారు. బొల్లారంలో బీఆర్ఎస్‌కు చెందిన చిన్న.. వారి బృందంతో నీలం మధు సమక్షంలో బీఎస్పీలో చేరుతున్న సందర్భంగా భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయా రోడ్డు షోల్లో నీలం మధు మాట్లాడుతూ.. ఆయా ప్రాంతాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. తాను గెల వగానే ప్రతీ సమస్యను పరిష్కరిస్తానన్నారు. 'నీలం మధు అన్న పది భరోసా'లతో అన్నివర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందన్నారు. కాబట్టి అందరూ ఏనుగు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లు, బీఎస్పీ నాయకులు, నీలం మధు, సీనియర్ నేత మహేందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకోవడమే నిజమైన మానవత్వం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ ఆపదలో ఉన్న సాటి మానిషిని ఆదుకోవడమే నిజమైన మానవ త్వమని, అమ్మనాన్నలను కోల్పోయిన యువకుడికి అండగా ఉంటామని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో అమ్మా నాన్నలు కోల్పోయిన మహేష్ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు రవీందర్, శ్రీకాంత్, రమేష్, బిక్షపతి, రోహిత్, నరేష్, స్వామి, అనీల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థ కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపుతోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలను సమవుజ్జిగా ప్రవేశ పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాజు, ఆనందరావు, షాదుల్లా, శ్రీధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, న్యాయం ప్రతి ఒక్కరికి ఉచితంగా అందాలి



నవతెలంగాణ-రాయపోల్

విద్య, వైద్యం, న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబా టులో ఉండే విధంగా భారత రాజ్యా ంగంలోని ఆదేశిక సూత్రా లను అమలు చేస్తూ ప్రతి ఒక్కరిని ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా ఆరో గ్య భారత నిర్మాణానికి నాందిపలుకాలని ఆబాద్ పార్టీ దుబ్బాక నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలని కట్టడి చేస్తామ ని, ఉచితాలు అనుచితాలు మాత్రమేని ప్రతి ఒక్కరు గుర్తు చుకొవాల న్నారు. ప్రజలందరూ మార్పు కోసం చూస్తున్నారని అన్నారు. ఆబాద్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గొల్లపల్లి విజయ్ కుమార్ సీసీటీవీ గుర్తుకు మీ అమూ ల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ముదిరాజ్‌లు కేసీఆర్‌కు మద్దతు



నవతెలంగాణ-తొగుట

ముదిరాజులంతా ఏకమై సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కొట్యాల యాదగిరి ముది రాజ్ అన్నారు. సోమవారం ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పాహడ్ గ్రామంలో ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి మేలు చేకూరిందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టులో ముంపు గ్రామమైన పల్లెపహాడ్ గ్రామ ప్రజలకు ఏవైనా పరిహారాలు రావాల్సి ఉంటే ఎన్నికల అనంతరం సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగరమైన నవీన్ కుమార్, సింగ రమైన నాగరాజు, చింతకింది కనకయ్య, మడూగురి నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకకు తిరిగి ముత్యంరెడ్డి పాలన తీసుకొస్తా

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఆరు గ్యారెంటీలు అమలు
- భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాకకు మచ్చలేని, అవినీతి లేని పాలన అందించిన స్వర్గీయ మంత్రి చెఱకు ముత్యంరెడ్డి పాలన చేశారు. అలాంటి పాలనను తాను గెలిచాక మళ్ళీ దుబ్బాక కు తిరిగి తీసుకొస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట ,ఎల్లాపూర్,వడ్డెర కాలాని, బల్వంతాపూర్,పద్మశాలి గడ్డ, నర్లెన్ గడ్డ, అప్పనపల్లి,ఆకారం గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని మల్లాయిపల్లి వార్డ్, చెల్లాపూర్, దుంపల పల్లి, చేర్వపూర్, ధర్మాజీపేట వార్డ్ ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నవంబర్ 30 న దుబ్బాక నియోజకవర్గ ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 10 ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, బీఆర్ఎస్ గెలిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవన్నారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు గత ఉప ఎన్నికల్లో తన పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి గెలిచారని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన లవాని భూములకు పట్టాలు అందిస్తామన్నారు. రైతుభరోసా ఉచిత విద్యుత్, రూ .2 లక్షల రైతు రుణమాఫీ, పట్టాదారులకు రూ. 15 వేలు కౌలు రైతులకు రూ. 12 వేలు, గృహజ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500ల చేయూతతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఏటా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మెజారిటీతో గెలిపిస్తే అసెంబ్లీలో ప్రజల సమస్యలపై మాట్లాడి పనులు చేపిస్తానని ప్రజలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ , మండల అధ్యక్షుడు కొంగరి రవి, ఉపాధ్యక్షుడు కడ్తూరి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నర్మేట ఏసు రెడ్డి,యువజన నాయకులు ఆకుల భారత్, మంద శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

రూ.500 కోట్లతో చేప పిల్లల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

ముదిరాజుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ ప్రత్యేక చొరవతో 6 లక్షల మత్స్యకార సభ్యత్వాలు కల్పించినట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణ శివారులోని పాండవుల చెరువు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వం రూ.500 కోట్లతో చేప పిల్లలు పంపిణీ చేయగా, ప్రతి ఏటా రు 100 కోట్లు కేటాయి స్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 6 లక్షల మత్స్యకారులకు వివిధ రకాల వాహనాలు అందించేందుకు కేసిఆర్ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కోకాపేటలో 500 కోట్ల విలువ చేసే ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ముదిరాజ్ ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం కేటాయి ంచారని, భవన నిర్మాణానికి రూ.ఐదు కోట్లు విడుదల చేసినట్లు తెలిపా రు . అభివృద్ధికి దూరంగా నిలిచిన ముదిరా జులు ఆర్థికంగా సామా జికంగా రాజకీయ ంగా ఎదగాలని, తద్వారా వివిధ స్థాయిలలో నిలదొక్కు కునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ముదిరాజుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని చెరువులు కుంటలు ప్రాజెక్టులపై పూర్తి హక్కులు కల్పిస్తూ కేసీఆర్ జీవో విడుదల చేశారని, దీంతో చేపలను ఎగుమ తి చేసే స్థాయికి ఎదిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడేందుకు అవకాశం దక్కిం దని పేర్కొన్నారు. ముదిరాజులకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించిన కేసీఆర్ పట్ల సంపూర్ణ విశ్వాసంతో ఉండగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు టిఆర్ఎస్‌కి అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు.

సీఎం ప్రజా ఆశీర్వాద సభకు పటిష్ఠ బందోబస్తు

- ఆరు సెక్టార్లలో పటిష్ట బందోబస్తు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నేడు గజ్వేల్ లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ కు ఆరు సెక్టార్లుగా ఏర్పడి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. సోమవారం గజ్వేల్ కోల్ అభిరామ్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ అధికారులకు పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి శ్వేత మాట్లాడుతూ గజ్వేల్ ఐఓసీ బిల్డింగ్ వెనక గ్రౌండ్ లో ఉన్న సభాస్థలిని పార్కింగ్ ప్రదేశాలను తదితర ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించమన్నారు. పోలీస్ అధికారులకు సూచనలు సలహాలు చేశామన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు విధి నిర్వహణలో ఉండే పోలీసుల సలహాలు సూచనలు పాటించా లని తెలిపారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలను పార్కు చేయవద్దని తెలిపారు. అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో 6 సెక్టార్లుగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తూప్రాన్, మనోహరాబాద్, బేగంపేట, నాచారం, గజ్వేల్ మండలానికి చెందిన తదితర గ్రామాల వైపు నుండి వచ్చే వాహనదారులు గజ్వేల్ ఐఓసీ బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలన్నారు. జగదేవపూర్, కుకునూరు పల్లి, కొండపాక, మండలాలు గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి, అక్కారం, కొడకండ్ల, రిమ్మనగూడ, తదితర గ్రామాల వాహనదారులు సాయిబాబా గుడి పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలని సూచించారు.ములుగు, గౌరారం, మర్కుక్, మండలాలకు చెందిన వాహనదారులు దొంతుల ప్రసాద్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలన్నారు. సంగాపూర్ రింగ్ రోడ్డు వద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ట్రాఫిక్ డ్రైవర్స్ ...

ములుగు, గౌరారం, మర్కుక్ మండలాల నుండి వచ్చే వాహనదా రులు, ప్రజ్ఞాపూర్ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ముట్రాజ్ పల్లి ఔటర్ రింగ్ రోడ్ సంగాపూర్ ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా దొంతుల ప్రసాద్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకొని , మీటింగ్ ప్రదేశానికి రావాలన్నారు. తూప్రాన్, మనోహరాబాద్,తూప్రాన్ రోడ్డు వైపు నుంచి వచ్చే వాహనదారులు లిఇందిరాపార్క్, సంగాపూర్ కమాన్, మీదుగా వచ్చి ఐఓసీ బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకొని, మీటింగ్ ప్రదేశానికి చేరుకోవాలని పేర్కొన్నారు. జగదేవపూర్, కొండపాక కుకునూరు పల్లి మండలాలు గజ్వేల్ మండలానికి చెందిన గ్రామాల వైపు నుండి వచ్చే వాహనదారులు ప్రజ్ఞాపూర్, గజ్వేల్ అంబేద్కర్ స్టాచ్, పోలీస్ స్టేషన్ రోడ్డు వైపు నుండి ముందుకు వెళ్లి సాయిబాబా గుడి వెనకాల ఉన్న కాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకొని మీటింగ్ ప్రదేశానికి చేరుకోవాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు, ఏసీపీలు మడత రమేష్, సతీష్ సురేందర్ రెడ్డి, రవీందర్ రాజు, ప్రసన్న కుమార్, శ్రీనివాస్, సీఐలు, జాన్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, రంగకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మాలల మద్దతు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలల సమస్యలను పరిష్కరిస్తామన్న టీఆర్ ఎస్ పార్టీకే తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల మద్దతు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు చెరుకు రామచంద్రన్ తెలిపారు. తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, రాష్ట్ర మాల మహానాడు నేత తుమ్మ శ్రీనివాస్ తో కలిసి సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. హైదరాబాద్ నగరంలో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం గర్వంగా భావిస్తున్నామన్నారు. దళిత బంధు పథకం అద్భుతంగా ఉందన్నారు. చీఫ్ కోఆర్డినేటర్ రావుల అంజయ్య ,ఫ్ డిసి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ నల్లల కనకరాజు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్ ,రాష్ట్ర కొ చైర్మెన్ భీమసేన సీనియర్ నాయకులు గాలేంక నరసింహులు, గాలెంక శ్రీనివాస్ గద్ద స్వామి, మన్నే ప్రభాకర్ పోతుల కిషన్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి అభివృద్ధి కోసం కృషి



నవతెలంగాణ-తొగుట

పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం సహకారం అందిస్తాని రాష్ట్ర పద్మశాలి సంఘ కార్యదర్శి తాటికొండ పట్టాభి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో సంఘం సభ్యులతో కలిసి మాట్లాడుతూ తమ కుల బండవుల సంక్షే మం ముఖ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కుల దైవమైన మార్కండేయ ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహకరంగా రూ.1 లక్ష విరాళం అందిం చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సికిందర్ నెలమళ్ళి, నాయకులు డి.రమేష్ ముదిరాజ్, పద్మశాలి సంఘం సభ్యు లు లక్ష్మీ నారాయణ, రమేష్, నర్సింలు, మల్లేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లు



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్‌కి ఒక ఓటు వేస్తే బీజేపీకి రెండు ఓట్లు వేసినట్లని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లు అవుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, నాయకులు నవాజ్, వసీం ఖాన్, కన్నయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రజాస్వామ్య విజయవతానికి ఓటు వజ్రాయుధమని, అలాంటి ఆయుధాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ప్రజలను కోరారు. స్థానిక శిశు మందిర్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలన్నారు. రాబోవు ఐదు సంవత్సరాలలో మన భవితవ్యాన్ని నిర్దేశించడానికి ఓటే ప్రధానమన్నారు. ఓటు హక్కును వృథా చేయడం ద్వారా అసమర్థుల పాలన చూడాల్సి వస్తుందని, ఓటు సద్వినియోగం చేసుకొని సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్, జిల్లా కోశాధికారి సురేందర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్ రామ్ రెడ్డి, జైపాల్, బుచ్చిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమీపిస్తున్న పోలింగ్ సమయం







నవతెలంగాణ- గజ్వేల్

ఈ నెల 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని తనదైన శైలిలో విస్తృతం చేస్తున్నాయి. ఇందులో భాగంగానే గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రచారం ఊపందుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి మూడవసారి సిట్టింగ్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను లక్ష మెజార్టీతో గెలిపించాలని మంత్రి హరీష్ రావు తో పాటు ముఖ్య నాయకులు అంతా రంగంలో దిగారు. కులాల వారిగా మతాలవారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. మంత్రి హరీష్ రావు రోడ్ షో నియోజకవర్గంలో గజ్వేల్, వర్గల్ ములుగు, జగదేపూర్, మర్కుక్ మండలాల్లో పూర్తయింది. కార్యకర్తలను మహిళలను భారీ ఎత్తున సమీకరించి రోడ్ షో నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లక్ష్మి కాంతారావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాధాకృష్ణశర్మ భూపతి రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీ ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, నాచారం టెంపుల్ చైర్మన్ కొట్టాల యాదగిరి, నియోజకవర్గంలోని మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి ప్రచారాన్ని తన భుజాస్కంధాలపై వేసుకొని ముందుకు సాగుతున్నారు. లక్ష టార్గెట్ పెట్టుకొని గత నెల రోజులుగా క్షేత్రస్థాయిలో క్యాడర్ పనిచేస్తుంది.

కాంగ్రెస్ ప్రచారంలో...

కాంగ్రెస్ పార్టీ ప్రచారం కేవలం అభ్యర్థి నర్సారెడ్డి మాత్రమే ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇంటింటి ప్రచారాన్ని గత ఆరు నెలల నుండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఇప్పటికే పలుమార్లు మండలాల చుట్టూ వేసింది. నర్సారెడ్డి కూతురు అంక్షారెడ్డి ప్రచారాన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ వారందరినీ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ఒక్కొక్కరిని దగ్గరికి తీసుకుంటున్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతుందని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి విరుచుకోబడ్డారు. గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల షెడ్యూలు ప్రచారం ప్రారంభం నుండి ఇప్పటివరకు రేవంత్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు పొన్నం ప్రభాకర్ ప్రచారం కు వచ్చారు. కాంగ్రెస్కు క్యాడర్ ఉన్నప్పటికీ కొంత అసంతృత్తులు ఉన్నాయని పార్టీ వర్గాలే చెప్పుకుంటున్నాయి. గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ముఖ్యమైన నేత పిసిసి డెలిగేడు సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి వర్గం పూర్తిగా బిజెపిలో చేరిపోయింది. దీని ప్రభావం కొన్ని గ్రామాల లో కాంగ్రెస్కు ఉన్న ఓట్లు బిజెపికి పడే అవకాశం ఉందని భావిస్తున్నప్పటికీ పెద్దగా ప్రభావం ఉండదని కాంగ్రెస్ నాయకులు కొట్టి పారేస్తున్నారు.

బీజేపీ అంతంతే..

గజ్వేల్ అసెంబ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఈటల రాజేందర్ గజ్వేల్ అసెంబ్లీ బరిలో నిలిచారు. బిజెపి పార్టీకి క్యాడర్ లీడర్ లేరు. కేవలం ఈటెల రాజేందర్ వ్యక్తిగతం మీద ఆధారపడి నియోజకవర్గంలో కొన్ని ఓట్లు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల కొందరు భారత రాష్ట్ర సమితి నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తో పాటు కొల్లూరు సర్పంచ్ మల్లం రాజు, కాలకల్ సర్పంచ్ నత్తి మల్లేశం తోపాటు మరికొందరు వృద్ధ నాయకులు బిజెపి పార్టీలో చేరారు. అంతకు ముందున్న క్యాడర్ మండలానికి ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉన్నారు. వారి మూలంగా బిజెపికి ఎలాంటి ఓటింగ్ వచ్చే అవకాశం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ లో కేవలం 1600 ఓట్లు మాత్రమే ఆ పార్టీకి పడ్డాయి. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ వచ్చినప్పుడే నాయకులు ఆయన వెంబడి ప్రచారానికి వెళ్తున్నారు తప్ప ఒక గజ్వేల్ మున్సిపాలిటీలో మినహా ఏ గ్రామంలో ప్రచారం నిర్వహించడం లేదు. ఇక్కడ వ్యక్తి ప్రభావం చూపుతున్న తప్ప బిజెపి పార్టీ కాదని స్థానిక రాజకీయ పరిశీలకులు, తల పండిన నేతలు చెప్పుకుంటున్నారు.

కదిలిన యువ తరంగం

- తండ్రి సతీష్ విజయం కోసం తనయుడి వ్యూహం
- ఇంద్రనీల్ వినూత్న ప్రచారం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విజయం కోసం యువత నడుం కట్టింది. మీవెంటే.. మేమంటూ... యువతరంగం కదిలింది. యువత సతీష్ విజయం కోసం గత మూడు నెలలుగా కదం తొక్కారు.. మేమున్నాం అంటూ అండగా నిలిచారు. యువ ప్రభంజనం వెనుక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ కీలక భూమిక పోషించారు. అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసిన ఇంద్రనీల్ తన తండ్రి విజయం కోసం యువతకు మార్గ నిర్దేశం చేశారు. యువతరాన్ని తట్టి లేపారు. నియోజకవర్గంలోని యువత విద్యార్థులు ఇంద్రనీల్ ప్రచారానికి ఫిదా అయిపోయారు. సహజంగానే హీరోలా ఆకట్టుకునే రూపం ఉన్న ఇంద్రనీల్ ఎన్నికల కోసం ఒక సర్వ సైన్యాధ్యక్షుడిలా పనిచేశారు. అన్ని మండలాల్లో యువతతో సమావేశాలు నిర్వహించారు. బూత్ కమిటీల సమావేశాలు గ్రామ గ్రామాన నిర్వహించారు.



వారికి మార్గనిర్దేశం చేస్తూ నేనున్నా అంటూ తట్టి లేపారు. వ్యూహ ప్రతివ్యూహాలతో.. ప్రతి పక్షాలకు దడ పుట్టించారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

నతెలంగాణ-కౌడిపల్లి



కౌడిపల్లి మండల కొట్టాల గ్రామాలతోపాటు గిరిజన తండాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండపురం రమేష్ మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీని అని ప్రతి ఒక్కరు సోనియాగాంధీని కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఎవరి జాగాలో వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు గృహానికి రెండు వందల యూనిట్ల కరెంట్ ఫ్రీ మహిళలకు గృహజ్యోతి పథకం ద్వారా రూ.2500లు, రూ.500 కే గ్యాస్ కలెక్షన్లు ఇవ్వనున్నారన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నర్సాపూర్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని కారు బోల్తాపడడం ఖాయమన్నారు

నిజాంపేటలో పోలీసు కవాతు



నవతెలంగాణ - నిజాంపేట

ఎన్నికలు సమీపిస్తున్న వేళలో నిజాంపేట గ్రామంలోని గాంధీ విగ్రహం నుంచి కొత్త బస్ స్టాప్ వరకు కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీ బాబు మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ఓటు వేసే ప్రతి ఒక్కరికి మనోధైర్యాన్ని నింపడం కోసం కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవడానికి సహకరించాలన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బంది వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-నర్సాపూర్

బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి కూతాడి నర్సింలును గెలిపించాలని కోరుతూ సోమవారం నర్సాపూర్‌లో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా సంగారెడ్డి వెళ్లే మార్గంలో ఉన్న సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి బీఎస్పీ అభ్యర్థి కూతాడి నర్సింలు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని పలు వీధుల గుండా తిరుగుతూ బీఎస్పీ పార్టీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సారా రవిగౌడ్, నాయకులు శాంతకుమార్, నాగేష్, అభిలాష్, జనార్దన్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఎస్పీ అభ్యర్థి

నవతెలంగాణ -వెల్దుర్తి



నర్సాపూర్ నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు మండలంలోని మంగళపర్తి, జలాల్పూర్, యశ్వంతరావుపేట్, కుకునూరు, దామరంచ, వెల్దుర్తి, చేరిలా, పెద్దాపూర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బహుజనుల బతుకులు మారాలంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మన బ్రతుకులు మారాలంటే, మన పిల్లలు ఉన్నత చదువులు చదవాలంటే, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే బహుజనుల గొంతు అసెంబ్లీలో వినిపించాలన్నారు. సంక్షేమ పథకాలను మనమే సృష్టించి అమలుపరిచే విధంగా ఒత్తిడి చేసేందుకు బీఎస్పీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిద్ధంగా ఉన్నార న్నారు. ఒక్కసారి ఆలోచించి ఆశీర్వదించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాంబండ శేఖర్, అభిలాష్, నర్సింలు, మహేష్ రమేష్ పాల్గొన్నారు.

పార్టీ మారే ఆలోచనలో బీఆర్ఎస్ యువ నాయకుడు?



నవ తెలంగాణ- కౌడిపల్లి : పార్టీ మారే ఆలోచనలో బీఆర్ఎస్ యువ నాయకుడు పోల నవీన్ కుమార్ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారం మండల కేంద్రానికి చెందిన పోల నవీన్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీలో ఉత్సాహంగా ముందుండి విజయవంతం చేశారు. ఆయన అనుచరులతో ధర్మసాగర్ హెూటల్ దగ్గర రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలా నవీన్ కుమార్ మాట్లాడుతూ నిజా యితీగా పనిచేసే వారికి బీఆర్ఎస్ పార్టీలో స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ డబ్బుల కోసం ఆశించకుండా గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఎవరు చనిపోయినా వారి కుటుంబానికి రూ. 5 వేల నుంచి 10 వేల వరకు ఆర్థిక సహాయాన్ని అందించానన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కౌడిపల్లిలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు పార్టీ విలువ తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, బీఆర్ఎస్ నర్సాపూర్ అసెంబ్లీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి అంటే అభిమానం ఉందన్నారు.